Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in

# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 161 పేజీలు - 08

ఆదివారం, సెప్టెంబర్ 3, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

MAHESH KUMAR KOVURY CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MENS'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,,
CHATRINAKA

## కేసీఆర్‌పై బీఆర్ఎస్ కార్యకర్తల ధిక్కారం.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** దాదాపు పది రోజులు కావస్తోంది. అసమ్మతి చల్లారడం లేదు. అసంతృప్తులు తమ నిరసనను ఆపడం లేదు. అంతకంతకు గొంతును సవరించుకుంటున్నారు. ఏకంగా కేసిఆర్ నిర్ణయాన్నే తప్పు పడుతున్నారు. బలవంతంగా మా మీదకు ఇంకా ఎన్ని రోజులు రుద్దుతారంటూ ప్రశ్నిస్తున్నారు. అధిష్టానం పునరాలోచన చేయకపోతే తాము కేసిఆర్ ప్రకటించిన అభ్యర్థుల ఓటమే లక్ష్యంగా పనిచేస్తామని వారు తెగేసి చెబుతున్నారు. భారత రాష్ట్ర సమితి అసెంబ్లీ అభ్యర్థులను కేసిఆర్ ప్రకటించిన నాటి నుంచి ఇదే పరిస్థితి రాష్ట్రంలోని పలు నియోజకవర్గాల్లో కొనసాగుతోంది. క్రమశిక్షణకు మారుపేరైన భారత రాష్ట్ర సమితిలో ఇలాంటి పరిణామాన్ని ఊహించలేదని ఆ పార్టీ సీనియర్ నాయకులు అంటున్నారు. మరోవైపు ఎన్నికల సమయంలో ఇలాంటి నిరసనలు సర్వసాధారణమని మరికొందరు కొట్టేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ తన రాజకీయ చతురతతో ప్రతిపక్ష పార్టీలను ముప్పు తిప్పలు పెట్టే కేసీఆర్ సొంత పార్టీ కార్యకర్తల నుంచి ఇలాంటి నిరసనను ఎదుర్కోవాల్సి రావడం ఒకింత ఆశ్చర్యకరమే.

### ఓడిస్తాం

భారత రాష్ట్ర సమితి అభ్యర్థులను ముందుగానే కేసిఆర్ ప్రకటించినప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా సానుకూల వాతావరణం కనిపించడం లేదు కొన్ని నియోజకవర్గాల్లో అయితే కార్యకర్తలు నేరుగా అధిష్టానాన్ని విమర్శిస్తున్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అబ్రహానికి వ్యతిరేకంగా భారత రాష్ట్ర సమితిలోని వర్గం నాయకులు సమావేశమయ్యారు. తమను ఏనాడూ పట్టించుకోని అబ్రహానికి టికెట్ ఎలా ఇస్తారంటూ ఆ నాయకులు ప్రశ్నిస్తున్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం పెద్దగా పాటుపడని వ్యక్తికి టికెట్ ఇస్తే ఎలా గెలిపిస్తామని వారు ప్రశ్నిస్తున్నారు. అధిష్టానం అబ్రహం విషయంలో ఏదో ఒక నిర్ణయం తీసుకొని పక్షంలో తాము కచ్చితంగా ఆయనను ఓడించి తీరుతామని వారు చెబుతున్నారు. ఇక ఇదే తీరుగా వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ కుమార్ పరిస్థితి ఉంది. మెతుకు ఆనంద్ కుమార్ తమ గురించి ఎన్నడూ ఆలోచించలేదని, అలాంటి వ్యక్తికి తాము ఎలా ఓటేస్తామంటూ భారత రాష్ట్ర సమితిలో కొందరు కార్యకర్తలు నిరసనగలం వినిపిస్తున్నారు. ఆనంద్ కుమార్ కు వ్యతిరేకంగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇటీవల ప్రదర్శన

6లో ▶

## వన్ నేషన్ - వన్ ఎలక్షన్‌పై కమిటీ ఏర్పాటు

### - ఛైర్మన్‌గా మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై కేంద్ర ప్రభుత్వం శనివారం కమిటీ ఏర్పాటు చేసింది. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఛైర్మన్‌గా ఈ కమిటీ ఏర్పాటైంది. ఈ కమిటీలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, లోక్‌సభలో విపక్ష నేత అధిర్ రంజన్ చౌదరి, సీనియర్ రాజకీయ వేత్త గులాంనబీ ఆజాద్, ఎన్‌కే సింగ్, సుభాష్, హరీశ్ సాల్వే, సంజయ్ కోతారిలు సభ్యులుగా వ్యవహరిస్తారు. సోమవారం నాడు కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ సునీల్ ఆరోరా మీడియాతో మాట్లాడారు. దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఒకేసారి ఎన్నికల నిర్వహణకు తాము సిద్ధంగా ఉన్నామని ఆయన ప్రకటించారు. వన్ నేషన్, వన్ పోల్ కోసం ఒకే ఓటర్ జాబితా ఉండాలని మోడీ కోరారు. దేశంలో ప్రతి కొన్ని నెలలకు ఒసారి ఎన్నికలు జరగడం వల్ల అభివృద్ధి కార్యక్రమాలపై పడుతోందన్నారు.ప్రతి కొన్ని నెలలకు వేర్వేరు ప్రదేశాలలో ఎన్నికలు జరగడం వల్ల అభివృద్ధి పనులకు ఆటకం కలిగే అవకాశం ఉందన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నికపై లోతైన అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.దేశంలో ఏక కాలంలో ఎన్నికలు నిర్వహించాలనే ఆలోచన కొత్తది కాదు. కానీ దేశంలో ఇతర నాయకుల కంటే మోడీ దీని కోసం ఎక్కువగా ప్రయత్నిస్తున్నారు. 2015లో

6లో ▶

## తిరగబడ్డ మరో ఎమ్మెల్యే

**- అర్ధనగ్న ప్రదర్శనతో ఎమ్మెల్యే నిరసన**

**- తాడోపేడో తేల్చుకుంటా అంటూ సవాల్**

**- జనగామాలో పల్లా వర్సెస్ ముత్తిరెడ్డి**



వరంగల్ (ప్రశ్న న్యూస్) జనగామ రాజకీయం రోజు రోజుకు రంజుగా మారుతోంది. ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, వారి వర్గాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. బీఆర్ఎస్ దళిత కార్యకర్తపై ఎమ్మెల్సీ పల్లా వర్గం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడాన్ని నిరసిస్తూ శనివారం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి అనుచరులు జనగామ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ చౌరస్తా వద్ద ఆందోళనకు దిగారు. గో బ్యాక్ పల్లా, దళిత ద్రోహి పల్లా అంటూ ఎమ్మెల్యే వర్గానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు నినాదాలు చేశారు. అర్ధనగ్నంగా ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్సీ పల్లాపై విమర్శలు ఎక్కుపెట్టారు. అమాయకులైన దళితులపై పల్లా రాజేశ్వర్ రెడ్డి కేసులు పెట్టించడం

6లో ▶

## ఎంట్రీకు ముందే పంచాయితీ

**- ఖమ్మం టు ఢిల్లీ వయా బెంగళూరు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** వైఎస్ షర్మిల కాంగ్రెస్ లో చేరిక ఖాయమైంది. వైఎస్సార్ వర్ధంతి నాడు షర్మిల కీలక వ్యాఖ్యలు చేసారు. సీబీఐ ఎఫ్ఐఆర్ లో కాంగ్రెస్ తప్పు లేదనిపిస్తోందని చెప్పుకొచ్చారు. వైఎస్సార్ పైన సోనియాకు అభిమానం ఉందన్నారు. ఇక, షర్మిల పాలేరు నుంచి పోటీకి హామీ లభించిందనే ప్రచారం సాగుతోంది. సరిగ్గా ఇదే సమయంలో అటు ఖమ్మం ఇటు బెంగళూరు కేంద్రంగా ఆసక్తి కర

6లో ▶

## టీడీపీ మేనిఫెస్టోతో ప్రజలకు భరోసా

### - గెలుపు ఖాయమయిందని చంద్రబాబు ధీమా

- ఎన్నికల దిశగా టీడీపీని సమాయత్తం చేస్తున్న చంద్రబాబు
- నియోజకవర్గాల్లో టీడీపీ నేతల మధ్య ఐక్యతకు చంద్రబాబు కృషి
- బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం




**కాకినాడ (ప్రశ్న న్యూస్)** టీడీపీ విజయాన్ని ఎవరూ ఆపలేరని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. ఉభయ గోదావరి జిల్లాల ఇన్చార్జిలు, క్లస్టర్‌లతో కాకినాడ జోన్ -2

6లో ▶

## కృష్ణా.. తీరని నీటి తృష్ణ

### - సందిగ్ధంలో లక్షల ఎకరాల ఆయకట్టు భవితవ్యం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కారు మబ్బులు లేవు. ఉరుముల, మెరుపుల జాడలేదు. ముంచెత్తే వర్షాలు కురవడం లేదు. ఫలితంగా పొలాలన్నీ బీళ్ళుగా దర్శనమిస్తున్నాయి. పోసిన వరి నారుమడులు ఎండిపోతున్నాయి. వేసిన నాట్లు ఎండిపోతున్నాయి స్థూలంగా చూస్తే కృష్ణా బేసిన్‌కు మళ్లీ ఎనిమిదేళ్ల కిందటి దుస్థితి తలెత్తింది. ఈ బేసిన్‌లోని శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులకు వరదనీటి రాక భారీగా తగ్గిపోయింది. కనీసం దగ్గరి ఆయకట్టుకు నీరు విడుదల చేసే పరిస్థితి కూడా లేదు. దీంతో ఆయకట్టు రైతులు తీవ్ర నైరాశ్యంలో మునిగిపోయారు.

### ఇప్పటి వరకు 100 టీఎంసీలు మాత్రమే

2015-16 వాటర్ ఇయర్ (2015 జూన్ 1నుంచి 2016 మే నెలాఖరు వరకు) మొత్తం కలిపి శ్రీశైలం ప్రాజెక్టుకు 74.46 టీఎంసీల

6లో ▶

## నిర్దేశిత కక్ష్యలోకి ఆదిత్య ఎల్1

### - ప్రయోగం విజయవంతమైందని ఇస్రో ప్రకటన

- సూర్యుడి లంగ్రాజ్ పాయింట్ వద్దకు ఆదిత్య
- ప్రోటో, క్రోమోస్పియర్, కరోనాపై అధ్యయనం
- ఐదేళ్ల పాటు సేవలందించనున్న ఉపగ్రహం



తిరుపతి (ప్రశ్న న్యూస్) భారత అంతరిక్ష పరిశోధన సంస్థ తొలిసారిగా సూర్యుడిపైకి ఆదిత్య-ఎల్1 పేరుతో ఓ ఉపగ్రహాన్ని ప్రయోగించింది. తిరుపతి జిల్లాలోని శ్రీహరికోట సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ రెండో ప్రయోగ కేంద్రం నుంచి సూర్యుడి గుట్టు విప్పేందుకు ఆదిత్య-ఎల్1 ఉపగ్రహాన్ని శనివారం ఉదయం 11.50 గంటలకు పీఎస్ఎల్వీ-సీ57 ద్వారా పంపింది. ప్రయోగ కేంద్రం నుంచి బయలుదేరిన 5 నిమిషాల్లో

6లో ▶

## గవర్నర్ వస్తేనే రోడ్ల మరమ్మతులా.?

### - తమిళిసై ఏపీ పర్యటనలో రాజకీయ దుమారం



**విజయవాడ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించారు. ఎస్ఆర్ఎం యూనివర్శిటీ స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు హైదరాబాద్ నుంచి గవర్నర్ వస్తుండటంతో రాత్రికి రాత్రే అధికారులు రోడ్లపై ఉన్న గుంతలు పూడ్చారు. దీంతో ప్రభుత్వం తీరుపై ప్రజలు, ప్రతిపక్షాలు భగ్గుమంటున్నారు. కొన్నేళ్లు రోడ్ల బాగోగులు పట్టించుకోని పాలకులు, అధికారులు గవర్నర్ వస్తున్నారంటే హడావుడిగా గుంతలు పూడ్చటంపై మండిపడ్డారు. రోడ్లపై అడుగుకో గుంత పడి కొన్నేళ్లుగా ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోలేదని ఆపించారు. గర్నవర్ వస్తున్నారంటే మాత్రం కొన్ని గంటల్లోనే గుంతలు పూడ్చేశారని... ఇదేమి రాజ్యమంటూ ప్రశ్నిస్తున్నారు.ఎస్ఆర్ఎం యూనివర్శిటీ స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు హైదరాబాద్ నుంచి ఏపీకి వెళ్లారు తెలంగాణ గవర్నర్ తమిళిసై. ఆమెకు గన్నవరం ఎయిర్‌పోర్టులో కలెక్టర్ రాజాబాబు,

6లో ▶

## వైఎస్‌కు జగన్, షర్మిల నివాళి



**ఇడుపులపాయ (ప్రశ్న న్యూస్)** వైఎస్సార్ వర్ధంతి సందర్భాన ఇడుపులపాయలో సీఎం జగన్, కుమార్తె వైఎస్ షర్మిలతో సహా విజయమ్మ కుటుంబ సభ్యులు వైఎస్సార్ కు నివాళలు అర్పించారు. శుక్రవారం రాత్రి ఇడుపులపాయ చేరుకున్న షర్మిల శనివారం ఉదయం తల్లి విజయమ్మతో కలిసి తండ్రి వైఎస్సార్‌కు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో షర్మిల పాల్గొన్నారు. షర్మిల తన భవిష్యత్

6లో ▶

## తుమ్మల ఇంటికి పొంగులేటి

### - ఖమ్మంలో మారుతున్న పొలిటికల్ సీన్ - కాంగ్రెస్‌లోకి తుమ్మలను ఆహ్వానించిన పొంగులేటి



ఖమ్మం (ప్రశ్న న్యూస్) తెలంగాణలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కీలక పరిణమాలు చోటు చేసుకుంటున్నాయి. ఈసారి ఖమ్మం పొలిటిక్స్‌లో అనేక నాటకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. రాజకీయాలకు ఖమ్మం కేరాఫ్ అడ్రస్‌గా నిలిస్తోంది. ఖమ్మంలో పొలిటికల్ సీన్ మారుతోంది. మాజీ ఎంపీ, తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు ఇంటికి వెళ్లారు. దాదాపు నాలుగేళ్ల తర్వాత ఆయన ఇంటికి వెళ్లి తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. తుమ్మలకు కాంగ్రెస్ పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. అనంతరం

6లో ▶

# జనసేన ఆశయాలు సిద్ధాంతాలు సామాన్యుడి చెంతకు చేర్చాలి

- శేరిలింగంపల్లి లో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు
- పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో భాగంగా రక్తదాన శిబిరం
- వేడుకల్లో భాగంగా -విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పండ్లను పంచిపెట్టిన శేరిలింగంపల్లి అధ్యక్షుడు మాధవరెడ్డి
- వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న జనసేన గ్రేటర్ అధ్యక్షుడు రాధారం రాజలింగం






శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) జనసేన జనసేన సిద్ధాంతాలను ఆశయాలను సామాన్య ప్రజల చెంతకు చేర్చడమే పవన్ కళ్యాణ్కు మనం ఇచ్చే నిజమైన బహుమానమని గ్రేటర్ హైదరాబాద్ జనసేన పార్టీ అధ్యక్షుడు రాధారం రాజలింగం అన్నారు.శనివారం జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఆ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం అధ్యక్షుడు డాక్టర్ మాధవరెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.పవన్ కళ్యాణ్ ఆరాధ్య దైవం జగన్మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, విద్యార్థుల మధ్య పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ ను కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. అందులో భాగంగా మొక్కలు నాటి,రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షుడు డాక్టర్ మాధవరెడ్డి మాట్లాడుతూ.. జనసేనాని పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను అశేష అభిమానులు, విద్యార్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సామాన్య ప్రజల సమక్షంలో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆయన జన్మదినం రోజు మనకు పండుగ లాంటిదన్నారు.నేటి బాలలే రేపటి పౌరులు అనే నానుడిని విశ్వసించే జనసేన పార్టీ,ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు,పండ్లు, పుస్తకాలు,పెన్సిల్లు,జామెంట్రీ బాక్సును అందించారు. పవన్ కళ్యాణ్ ఎంతో విలాసవంతమైన జీవితాన్ని వదులుకొని సామాన్యుల జీవితాల్లో వెలుగు నింపటానికి రాజకీయాల్లోకి వచ్చారన్నారు. కులాంతర మత విద్వేషాలు లేని సమాజ నిర్మాణం కోసం అహోరాత్రులు ఆయన కృషి చేస్తున్నారన్నారు ఆయన ఆశయాలకు తగ్గట్లుగా అభిమానులు జనసేన కార్యకర్తలు పనిచేయాలన్నారు ఇందులో భాగంగానే రానున్న రోజుల్లో మార్పు కోసం జనసేన పేరుతో శేరిలింగంపల్లి నియోజక వర్గం అంతా పాదయాత్ర చేయడానికి మీలో ఒకడిగా మీ ఇంటివాడిగా ఆయన భావజాలాన్ని విస్తృతంగా ప్రజల్లో తీసుకెళ్లేందుకు త్వరలో ప్రజలకు ఇంటింటికి వెళ్లి కలుస్తానన్నారు.మీరంతా పెద్ద మనసుతో ఆశీర్వదించి మీలో ఒకడిని మార్పు కోసం పనిచేసే సైనికుడిగా ప్రజలతో ఉంటూ ప్రజల కోసం పనిచేసే ప్రజాసేవకుడిగా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రవి,హనుమంతు నాయక్ ,హరి నాయక్ ,బి. అరుణ్ కుమార్, మల్లేష్ మదిరాజ్ శ్రవణ్ కుమార్, ప్రవీణ్ ,శ్రీకాంత్, మహాలక్ష్మి, శ్రీలక్ష్మి, రమేష్, లక్ష్మీనారాయణ, సేవ్య,సాజిద్, చిరంజీవి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# దర్జాగా విద్యుత్ చౌర్యం

**మామూళ్లు తీసుకోని వదిలేస్తున్న సిబ్బంది**

**ఇంటిదొంగల వల్ల భారీ నష్టం**



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) జిల్లాలో విద్యుత్ చౌర్యం రోజురోజుకూ పెరిగిపోతుంది. దొరికితే దొంగ.. లేకుంటే దొర అనే చందంగా ఉంది ఎన్పీడీసీఎల్లో పరిస్థితి. విద్యుత్ చౌర్యాన్ని అరికట్టండి అని అధికారులు చెబుతున్నా క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న అధికారులు మాత్రం పెడచెవి పెడుతున్నారు. జిల్లా కేంద్రం కొత్తగూడెంలో అసలు విద్యుత్ చౌర్యంపై దాడులు చేసినా దాఖలాలు లేనే లేవు. ఉన్నతాధికారులు విద్యుత్ చౌర్యం అరికట్టడంలో విఫలం అవుతుంటే క్షేత్రస్థాయి సిబ్బంది ఇదే అదునుగా ఇంటికి ఎంత కరెంట్ అయినా వాడుకోండి మాకు నెలకు 300 ఇస్తే చాలాంటు ఈ విద్యుత్ చౌర్యం చేసే వాళ్ళ దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ బాబుక్యాంప్, బర్మా క్యాంప్ పరిధిలో ఉన్న సింగరేణి క్వార్టర్స్ లను ఆక్రమించుకుని ఉంటున్న వారి వద్ద క్షేత్రస్థాయి సిబ్బంది డబ్బులు వసూళ్లు చేస్తున్న విషయం తెలిసిన కూడ పై స్థాయి అధికారులు మౌనంగా ఉన్నారంటే ఇందులో వాళ్ళ పాత్ర కూడ ఉండే ఉంటుంది. . ప్రతి నెల డబ్బులు తీసుకోని రాత్రి పగలు తేడా లేకుండా అక్రమంగా విద్యుత్ తీగలకు లింకులు తగిలించి విద్యుత్ సరఫరాను చేస్తున్నారని సమాచారం. డివిజన్లలో విద్యుత్ అధికారులు, సిబ్బంది తిరుగుతున్నా అక్కడ ఉన్న పరిస్థితిపై చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. పనిచేస్తున్న సంస్థలో నష్టం వాటిల్లుతున్నా అధికారులు విద్యుత్ చౌర్యంపై దృష్టి సారించకపోవడం పలు అనుమానాలు వస్తున్నాయి.

# శేరిలింగంపల్లి డివిజన్ మౌలికవసతుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తా

**- శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి డివిజన్ లోగల ఓల్డ్ లింగంపల్లి విలేజ్, బృందావనం కాలనీ లో నూతనంగా చేపట్టే సీసీ రోడ్డు పనులను జిహెచ్ఎంసి ఈఈ శ్రీనివాస్ తో కలిసి పాదయాత్ర చేసి సమస్యలను పరిశీలించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డు పనులను నాణ్యతతో నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గడ్డం రవి యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, సుభాష్ రాథోడ్, రవి, రాకేష్, సాయి కుమార్, పులి సాయి, శరన్ కుమార్, విజయ్, వినయ్ గౌడ్, సునీల్ కుమార్, సాయి గౌడ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# వీఓఏ ల వేతనాల పెంపు సందర్భంగా

**సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )రక్షా బంధన్ కానుకగా, రాష్ట్రంలోని మహిళా సంఘాల సహాయకుల (వీఓఏ) వేతనాలను పెంచడంతో శనివారం మెదక్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి ఎమ్మెల్యే యం.పద్మ దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వివో ఏలు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం నిర్ణయం మేరకు వీరి వేతనాలు నెలకు రూ. 8,000కు పెరగనున్నాయని చెప్పారు. తద్వారా రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న 17,608 మంది ఐకేపీ మహిళా సంఘాల సహాయకులు (వీఓఏ) లబ్ధిపొందుతారని పేర్కొన్నారు. పెంచిన వేతనాలు సెప్టెంబర్ నెల నుంచి అమలులోకి వస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కి, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కి, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు కి, ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి కి విఓఏ జిల్లా అధ్యక్షులు నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షురాలు ఏం.లావణ్య రెడ్డి, విఓఏ జిల్లా అధ్యక్షులు కొప్పుల్. సాయ గౌడ్, ఉపాధ్యక్షులు అశోక్ దశరథ్, సంతోష్, వర్కింగ్ ప్రెసిడెంట్ వంకాయల.వెంకట్, మెదక్ నియోజకవర్గ విఓఏ లు ప్రతిభ, మంగాదేవి, అరుణ,భాస్కర్ మాధవి లక్ష్మి, వెంకట్ లక్ష్మి స్రవంతి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయల సొమ్ము తరలింపుపై విచారణ చేయాలి

**జిల్లాలోని ఒక పెద్ద మనిషి అండదండలతోనే ఈ చౌర్యం**

**మంత్రి హరీష్ రావు సమాధానం చెప్పాలి**

**జిల్లా ఎస్పీకి వినతి పత్రం అందజేసిన పీసీసీ నేతలు మ్యాడం బాలకృష్ణ సుప్రబాతరావు**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) ఏడుపాయల వనదుర్గామాతా ఆలయానికి సంబంధించిన మూడు కిలోల పైగా బంగారం, నగదును ఈఓ శ్రీనివాస్ అక్రమంగా తరలించడం వెనుక అధికార పార్టీ పెద్ద మనుషుల ప్రమేయముందని పీసీసీ నేతలు చౌదరి సుప్రబాతరావు, మ్యాడం బాలక్రిష్ణ ఆరోపించారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ రోహిణీ ప్రియదర్శినికి వినతి పత్రం సమర్పించి సమగ్రమైన విచారణ జరిపించాలని కోరారు. అనంతరం వారు విలేఖర్లతో మాట్లాడుతూ ఏడుపాయలలో ఎమ్మెల్యే మనుషుల పెత్తనం పెరిగిపోయిందని ఆరోపించారు. కాంట్రాక్టుల విషయం దాటి ఏకంగా ఏడుపాయల బంగారం, నగదును ఒక చోటు నుండి మరో చోటుకు రాత్రి వేళ తరలిస్తూ కనిపించడం చాలా అనుమానాలకు తావిస్తోందన్నారు. స్వయంగా ఏడుపాయల ఈఓ శ్రీనివాస్ మాటల్లో దేవన్న అనే సంబోధన ఉందని, దేవన్న అంటే ఎవరో మంత్రి హరీష్ రావు బాగా తెలుసని వ్యాఖ్యానించారు. మంత్రి హరీష్ రావు పెత్తనంతో మెదక్ లో అభివృద్ధి కుంటుపడి, ఇక్కడి ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టిన ఎమ్మెల్యే ఆస్తులు ఇలా దొంగదారిన పెరిగిపోతున్నాయని ఆరోపించారు. ఈ విషయంలో సరైన విచారణ జరిపించి ఏడుపాయల ఆస్తులను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షులు గోవర్ధన్, జిల్లా ఎస్సీ అధ్యక్షులు అశోక్ నాయక్, వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్, ఎంపీటీసీ ప్రసాద్ గౌడ్, డాకి స్వామి, అక్బర్ భాయ్, నాగిరెడ్డి, మెదక్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు భరత్ గౌడ్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ సల్మాన్, కొండా సంజీవ్, విక్కీ, బచారం క్రిష్ణ, విట్టల్ నాయక్, చందర్ నాయక్, నవీన్ చౌదరి, జాకీర్, నవీన్ మాదూర్, రాంచంధర్, చందు, రవి, నాగేందర్, సంపత్, జయంత్ రవితేజ, చింటూ, ప్రకాష్, జాకార్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.


# ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన కార్యక్రమంలో పాల్గొన్న నర్సాపూర్ కాంగ్రెస్ అగ్రనేతలు



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు బలమూరి వెంకట్ ఆదేశానుసారం ఈ రోజు సెప్టెంబర్ 02 డీఎస్సీ అభ్యర్థులకు మద్దతుగా మన నర్సాపూర్ చౌరస్తాలో ఎన్ ఎస్ యు ఐ నర్సాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు చార్ల ఆంజనేయులు ఆధ్వర్యంలో శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కెసిఆర్ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన 13500 డీఎస్సీ ఉద్యోగాలు వెంటనే ప్రకటించాలి. లేని పక్షన ఎన్ ఎస్ యు ఐ తరుపున నిరసన సెగలు ఎదురు అవుతాయి అని ఈ సభ ముకంగా హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమనికి మద్దతుగా టిపిసిసి ఉపాధ్యక్షుడు గాలి అనిల్ కుమార్, టిపిసిసి అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్, టిపిసిసి డెలికేట్ సొమన్నగరి రవీందర్ రెడ్డి, ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్ , కాంగ్రెస్ పార్టీ మండల గురాల మల్లేశం , మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ గుప్త , నర్సాపూర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్, రుస్తంపెట్ ఎంపీటీసీ అశోక్, మలమనడు యువజన అధ్యక్షులు ధాడియ నరేష్, శివంపేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మన్నే శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు నరసింహ చరీ, మైనారిటీ నాయకులు అజ్మత్, హాఫీజ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగం , నర్సింగరావు. ఎన్ ఎస్ యు ఐ నాయకులు నవీన్ కుమార్, నర్ర ప్రశాంత్, మహమూద్, కిషోర్, బోయి ఆంజనేయులు, సునీల్ యాదవ్, రవి చారి, ఉపేందర్ గౌడ్, శ్రీనివాస్, మధు ఇంకా ముఖ్య నాయకులు పాల్గొన్నారు .

# సంధ్యా టెక్నోవన్ లో పెట్టుబడులు పెట్టి తాము తీవ్రంగా నష్టపోయాం

**- మలికిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) సంధ్యా టెక్నో 1లో పెట్టుబడులు పెట్టి తాము తీవ్రంగా నష్టపోయిన బాధితులమేనని,తాము ఎవరిని బెదిరించి ఇక్కడి నుండి వెల్లగొట్టలేదని స్పష్టం చేశారు మలికిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో అందుకు సంబంధించిన ప్రతినిధులు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తమపై వచ్చిన ఆరోపణలను వారు తీవ్రంగా ఖండించారు. 2021లో సంధ్యా టెక్నో 1లో పెట్టుబడులు పెట్టామని, తాము డెవలపర్స్ కాదని, భారీగా డబ్బులు చెల్లించినా నేటికి నిర్మాణం పూర్తి చేయకుండా, తమకు ఆక్యుపెన్సీ ఇవ్వకుండా ఎస్ హెచ్ పీఎల్ సంస్థ ఇన్నాళ్లు కాలయాపన చేస్తూ వచ్చిందని తెలిపారు. డబ్బులు చెల్లించి ఏళ్లు గడుస్తున్నా ఆక్యుపెన్సీ ఇస్తామని చెప్పి ఇవ్వకుండా ఆలస్యం చేయడంతో తామే ముందుకు వచ్చి నిర్మాణ పనులు చేపట్టామని తెలిపారు. సంధ్యా టెక్నో వన్ లో మొత్తం 130 మంది పెట్టుబడులు పెట్టగా ప్రస్తుతం 84 మంది ముందుకు వచ్చి పనులు చేయించుకుంటున్నామని, ఇప్పటి వరకు దాదాపు 75శాతం పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. ఎస్ హెచ్ పీఎల్ ప్రతినిధులు కనీస ప్రమాణాలు కూడా పాటించకుండా నిర్మాణాలు చేపట్టి మధ్యలోనే నిలిపివేశారని, ఓ ప్రైవేట్ కంపెనీకి డెవలప్మెంట్ ఇచ్చారని,ఇందులో మాకు సంబంధం లేదని వెల్లడించారు. 84 మందిమి కలిసి అభివృద్ధి చేసుకునే క్రమంలో ఎవరెవరో వచ్చి ఈ ఫ్లోర్ మాది, ఆ ఫ్లోర్ మాది అంటూ తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని,ఎవరు అసలు,ఎవరు నకిలీ వారో తెలియక సంధ్యా టెక్నో వద్ద ఉన్న సెక్యూరిటీ సిబ్బంది ప్రశ్నిస్తే విష్ణు వర్ధన్ రెడ్డి తమను రానివ్వడం లేదంటూ ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టి నష్ట పోలేమని,తాము కొన్న ఫ్లోర్ లలో తాము అభివృద్ధి చేస్కుంటున్నామని, జీహెచ్ఎంసీ నిబంధనల మేరకు పనులు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంధ్యా టెక్నో 1లో పెట్టుబడులు పెట్టిన బాధితులు హరీష్ నాయిని, నిరంజన్, వెంకట్ రెడ్డి, మనోజ్, కృష్ణంరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

**కండ్ల ముందు కనిపిస్తున్న అభివృద్ధి**

**ఇంటింటికీ సంక్షేమ పథకాలతో ప్రజల్లో ఆదరణ**

**మెదక్ బీఆర్ఎస్ జోష్ క్యాడర్‌లో రెట్టింపు ఉత్సాహం**

**బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )మెదక్ ఎమ్మెల్యే శ్రీమతి ఏం పద్మ దేవేందర్ రెడ్డి నేతృత్వంలో హవేళిఘనాపూర్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బూరుగుపల్లి గ్రామం నుండి బిజెపి బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు వడ్ల. రమేష్ మరియు సీనియర్ నాయకులు వడ్ల రమేష్ తో పాటు 50 మంది బిజెపి నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. శనివారం మెదక్ లోని క్యాంపు కార్యాలయంలో వీరికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బి ఆర్ ఎస్ లోకి చేరుతున్నారన్నారు. గ్రూపులు, కుమ్ములాటలు, ముష్టి యుద్ధాలు, వర్గపోరుతో కాంగ్రెస్ పార్టీలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని,ఆ పార్టీ నాయకుల తీరుకు నిరసనగా ఆయా గ్రామాల నుంచి కాంగ్రెస్, బిజెపి పార్టీకి రాజీనామాలు చేసి పెద్దఎత్తున బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు చెప్పారు.ఎవరికి టికెట్ వస్తుందో.. ఎవరికి టికెట్ రాదో తెలియని పరిస్థితుల్లో కాంగ్రెస్, బిజెపి నాయకులు ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు యం.లావణ్య రెడ్డి,మెదక్ ఆత్మ కమిటీ చైర్మన్ అంజ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ సిహెచ్.చైర్మన్ రెడ్డి, మండల రైతు బంధు అధ్యక్షులు కిష్టయ్య, బూరుపల్లి సర్పంచ్ చెన్నా గౌడ్, ఎంపీటీసీ అర్చన శ్రీనివాస్, గ్రామ అధ్యక్షులు రవీందర్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ సాప సాయిలు, నాయకులు బాలరాజ్, శ్రీనివాస్, నాగరాజు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర రెడ్డి 14వ వర్ధంతి పురస్కరించుకొని మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా టీపీసీసీ జనరల్ సెక్రటరీ జేరిపేటి జైపాల్ ముఖ్యఅతిథిగా హాజరై వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రఘునందన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు మారెళ్ల శ్రీనివాస్,అయాజ్ ఖాన్, జహంగీర్,అజీముద్దీన్, హరికిషన్,కుమార్,యువజన కాంగ్రెస్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ మొహసిన్,సేవాదళ్ చీఫ్ గోల్కొండ శేఖర్, తదితరులు పాల్గొన్నారు

# సంపాదకీయం

## ముందస్తు ఎన్నికలా... జమిలీ ఎన్నికలా..

దేశవ్యాప్తంగా రాజకీయాలు శరవేగంగా మారిపోతున్నాయి. ముందస్తు ఎన్నికలు వస్తాయని ప్రచారం జరుగుతున్న వేళ అనూహ్యంగా వన్ నేషన్ ? వన్ ఎలక్షన్ నినాదం తెరమీదకు వచ్చింది. ఎప్పుడు ఏమైనా జరగొచ్చన్న ఉద్దేశంతో అటు విపక్ష కూటమి ఇండియా కూడా ఎన్నికలకు సిద్ధమంటూ సవాల్ చేస్తోంది. ఉమ్మడి కార్యాచరణతో ఉద్యమాలు చేయడంతో పాటు? సీట్ల సర్దుబాటు చేసుకోవాలని కూటమి నిర్ణయించింది.దేశ రాజకీయాల్లోనూ అనూహ్య పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ నెల 18 నుంచి ప్రత్యేకంగా పార్లమెంట్ సమావేశాలు ఏర్పాటు చేసింది ప్రభుత్వం.పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల తేదీలను ప్రకటించిన తర్వాత ఢిల్లీలో ఓ రకమైన రాజకీయ వాతావరణం ఏర్పడింది. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు అని కేంద్రం ప్రకటన చాలా మందిని ఆశ్చర్య పరిచింది. వెంటనే వన్ నేషన్ -వన్ ఎలక్షన్ తెరపైకి వచ్చింది. మాజీ రాష్ట్రపతి కోవింద్ ఆధ్వర్యంలో 18 మంది సభ్యులతో కమిటీ.. సెప్టెంబర్ 17వ తేదీలోపు నివేదిక ఇవ్వాలని ఆదేశం. దీనిపై ఢిల్లీతోపాటు దేశంలోని అన్ని రాజకీయ పార్టీల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. రామ్ నాథ్ కోవింద్ తో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా భేటీ అయ్యాడు. ఏం చర్చించారో తెలియదు కానీ.. బీజేపీ అనుకూల పక్షాలన్నీ జమలీ ఎన్నికలకుమద్దతుగామాట్లాడటం ప్రారంభించాయి. మోదీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ ఉన్నతాధికారులకు కేంద్రం కీలక ఆదేశాలు జారీ చేసింది. కేబినెట్ కార్యదర్శులు, వివిధ శాఖల కార్యదర్శులు, ఉన్నతాధికారులు అందరూ ఢిల్లీలోనే ఉండాలని.. రాష్ట్రాల పర్యటనలు రద్దు చేసుకోవాలని.. మిగతా అన్ని పనులు రద్దు చేసుకుని వెంటనే ఢిల్లీకి వచ్చేయాలని ఆదేశించింది కేంద్రం. ప్రధాన మంత్రి కార్యాలయం అనుమతి లేకుండా ఏ శాఖ కార్యదర్శి ఢిల్లీ వదిలి వెళ్లరాదంటూ హుకూం జారీ చేసింది. ప్రత్యేక సమావేశాల్లో కీలక బిల్లులను తీసుకురానున్నందున అధికారులపై ఈ ఆంక్షలను విధించినట్లు తెలుస్తోంది. లోక్ సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడం వల్ల ప్రజాధనం ఆదా అవుతుందని.. ఎన్నికల నుంచి పరిపాలనా దృష్టిని అభివృద్ధిపై మళ్లించవచ్చని లా కమిషన్ ఇప్పటికే సూచించింది. ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడం వల్ల దేశం నిరంతరం ఎన్నికల మోడ్ లో ఉండకుండా నిరోధించవచ్చు. అందువల్ల పరిపాలన దృష్టి అభివృద్ధి పైనే ఉంటుందని లాకమిషన్ నివేదిక సూచించింది. కానీ ప్రస్తుత రాజ్యాంగ చట్టంలో వన్ నేషన్.. వన్ ఎలక్షన్ నిర్వహించడం సాధ్యం కాదని కూడా కమిషన్ నివేదికలో పేర్కొంది. ఇది జరగాలంటే రాజ్యాంగంలో సవరణ అవసరం అని తెలిపింది. అందుకే రాజ్యాంగ సవరణల బిల్లును ప్రవేశపెడతారని వార్తలు వస్తున్నాయి. అయితే జమిలీ ఎన్నికలు నిర్వహించాలంటే రాజ్యాంగంలో కనీసం ఐదు అధికరణలను సవరించాల్సి ఉంటుందని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో రాజ్యసభలో వెల్లడించారు. అయితే ఆ సవరణల కోసమే సెప్టెంబర్ 18 నుంచి 22 వరకు ఐదు రోజుల పాటు ప్రత్యేక సమావేశాలు నిర్వహించనుందనే టాక్ వినిపిస్తోంది. ఈ సమావేశాల్లో రాజ్యాంగంలోని ఐదు అధికరణలను సవరించి..జమిలి బిల్లు తీసుకొచ్చే అవకాశాలున్నాయని ఎక్కువ మంది నమ్ముతున్నారు. ఈ ప్రకటన వచ్చిన కొద్ది గంటల్లోనే వన్ నేషన్ ? వన్ ఎలక్షన్ బిల్లు పెడతారంటూ వార్తలు హల్‌చల్ చేశాయి. ఇదంతా నిజమా? అబద్దమా అంటూ రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతుండగానే మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం కమిటీ కూడా ఏర్పాటు చేసింది. దీంతో అంతటా ఒక్కసారిగా రాజకీయం వేడెక్కింది. ముఖ్యమైన విషయాలు అంశాలు ఉన్నాయనే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ఏర్పాటు చేశామన్న కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి వ్యాఖ్యలు మరింత ఉత్కంఠ రేపుతున్నాయి. అటు జమిలి ఎన్నికలు వార్తలపై ఆయా పార్టీల నుంచి భిన్నస్వరాలు వినిపిస్తున్నాయి.

కొన్ని రాష్ట్రాల్లో ఓడిపోతామనే భయంతోనే బీజేపీ జమిలి జపం చేస్తుందన్నారు తెలంగాణ మంత్రి తలసాని. అటు వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఎలా సాధ్యమని ప్రశ్నించారు సీపీఐ నేతలు. రాజ్యాంగాన్ని ఇష్టం వచ్చినట్టు మార్చడానికివీల్లేదంటున్నారు సీపీఐ నేతఅటు ముందస్తు ఎన్నికలు వచ్చే అవకాశం ఉందంటున్న విపక్ష కూటమి.. సిద్ధమవుతోంది. ముంబైలో జరిగిన ఇండియా కూటమి కీలక నిర్ణయాలు తీసుకుంది. పలు కమిటీలు వేసిన ఇండియా కూటమి.. సాధ్యమైనంత త్వరగా సీట్లు సర్దుబాటు చేసుకోవాలని తీర్మానం చేసింది. ఇండియా కూటమి అంటే 60శాతం ప్రజలు అంటున్న రాహుల్ గాంధీ విజయంపై ధీమా వ్యక్తం చేశారు.మొత్తానికి దేశ రాజకీయాల్లో రాబోయే పార్లమెంట్ సమావేశాలు కీలకమలుపు కాబోతున్నాయా? ముందస్తు వచ్చినా సంచలనమే? వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు పెట్టినా అంతకుమించిన ప్రకంపనలే పుట్టిస్తాయనడంలో సందేహం లేదు. మరి ఏది నిజం కాబోతుంది?. కానీ కేంద్రం ఏం చేయాలనుకుంటే అది చేయగలుగుతుంది. ఎందుకంటే అధికారం కేంద్రం చేతుల్ల ?ఉంది. ఒక వేళ ప్రజావ్యతిరేకమైనా ఆమోదిస్తే బీజేపీ పెద్దలు మూల్యం చెల్లించుకుంటారు.

# ఆహారం... ఒంటబట్టించుకుందామా..!



ఎవరైనా ఉండాల్సిన దానికంటే మరీ పీలగా కనిపిస్తూ ఉంటే అడిగే ప్రశ్న ఒకటుంది. "ఏంటి బాగా తినడం లేదా" అని. ఒకవేళ బాగానే తింటున్నానే అనే జవాబు వస్తే... "మరి తిన్నది ఒంటబట్టడం లేదా... ఒకసారి చూపించుకోకపోయావా?" అని. మనం తిన్న ఆహారం సక్రమంగా జీర్ణమై... అది సరిగా ఒంటికి పడుతుంటే మనం చాలా ఆరోగ్యంగా ఉన్నట్టు లెక్క. కానీ తిన్నది అరగడం లేదా అన్న ప్రశ్న కొన్నిసార్లు నిందాపూర్వకంగా వినిపించవచ్చు. కానీ ఒంటికి పట్టడం లేదా అన్న ప్రశ్న మాత్రం సానుభూతితో వేసేదే. తిన్న ఆహారం ఒంటికి పట్టకపోతే తొలిదశల్లో ఒక చిన్న సమస్యే. కానీ అశ్రద్ధ చేస్తే అదో పెద్ద సమస్య అవుతుంది. దాంతో ఎన్నో ఇబ్బందులూ, ఇక్కట్లూ వస్తాయి. తిన్నది ఎలా ఒంటికి పడుతోంది మొదలుకొని ఒంటబట్టకపోతే వచ్చే సమస్యలూ వాటి పరిష్కార మార్గాలపై అవగాహన కోసం ఈ కథనం.

మనం తీసుకున్న ఆహారం జీర్ణమయ్యాక... పేగుల నుంచి రక్తంలోకి వెళ్లి... అన్ని రకాల పోషకాలు, ఖనిజాలు, లవణాలు అన్ని కణాలకూ చేరతాయి. ఒకవేళ అలా చేరకపోవడాన్ని ఆ సమస్యను 'మాల్‌అబ్జార్‌ప్షన్' అంటారు.

**జీర్ణక్రియ విధానం...** మనం తీసుకున్న ఆహారం చక్కగా అరిగే ప్రక్రియనే జీర్ణక్రియ అంటారు. కానీ అలా జీర్ణం కాకపోతే రకరకాల అనారోగ్యాలు వస్తుంటాయి. ఆహారాన్ని నోట్లో పెట్టుకుని నమలడం మొదలుపెట్టినప్పుడే జీర్ణక్రియ మొదలవుతుంది. ఎందుకంటే... మన పళ్లతో నమలటం వల్ల ఆహారాన్ని మరింత చిన్న చిన్న భాగాలుగా మనందరమూ చేస్తుంటాం. ఈ ప్రక్రియలో జీర్ణక్రియకు నోట్లో ఊరే లాలాజలం తోడ్పడుతుంది. ఇందులోని (సెలైవాలోని) కొన్ని ఎంజైములు ఆహారాన్ని మరింత చిన్నచిన్న రేణువులుగా చేస్తాయి. పొట్ట లేదా ఉదరం ఒక మిక్సర్‌లాగ పనిచేసి, అక్కడ ఊరే హైడ్రోక్లోరిక్ ఆమ్లం సహాయంతో ఆహారమంతా బాగా కలిసిపోయేలా చేస్తుంది. నోటిలోనూ, కడుపులోనూ జరిగే జీర్ణక్రియ కొంత యాంత్రికంగా జరుగుతుంది. అంటే పళ్ల ద్వారా నమిలే ప్రక్రియ యాంత్రికప్రక్రియ అనుకోవచ్చు. ఆ తర్వాత మరికొంత రసాయనికంగా కూడా జరుగుతుంది. అంటే లాలాజలంలోని ఎంజైముల ప్రభావం వల్ల జరిగే క్రియలన్నమాట. అలా పాక్షికంగా జీర్ణమైన ఆహారం... మన అన్నవాహికలో చేరే సమయానికి ఇంకా 'అబ్జార్‌ప్షన్' ప్రక్రియ మొదలుకాదు. అక్కడ కొద్దిపాటి ఘనరూపంలో ఉన్న ఈ పదార్థం చిన్నపేగులలోకి ప్రవేశించగానే అక్కడ ఉండే ఎంజైములు, పాంక్రియాటిక్ ఎంజైములు, పైత్యరసం (బైల్‌జ్యూసెస్)... వీటన్నిటి కారణంగా ఆహారం మరింత చిన్నచిన్న రేణువులుగా మారి, రక్తంలోకి విలీన మయ్యే స్థితికి చేరుకుంటుంది. ఈ ప్రక్రియకు చక్కెర పదార్థాలు, అమైనో యాసిడ్లు, ఫ్యాటీ యాసిడ్లు కూడా సహాయపడతాయి. ఆహారం జీర్ణమయ్యే ప్రక్రియ నెమ్మదిగా చిన్న పేగుల మొదటి భాగం నుంచి ప్రారంభమై చిన్నపేగు చివరిభాగం వరకు కొనసాగుతుంది. ఈ ప్రక్రియలో బి 12 విటమిన్ తప్ప మిగతావన్నీ 'ప్రాగ్జిమల్ చిన్నపేగు' భాగంలో ఇంకుతాయి. చిన్నపేగు చివరి భాగమైన 'ఇలియం'లో బైల్ సాల్ట్స్ ఇంకిపోతాయి. చిన్నపేగులో కోటానుకోట్ల సంఖ్యలో ఉండే 'మైక్రోవిల్లీ' అనే మన చితివేళ్లలా కనిపించే అత్యంత సన్నటి (మైక్రోస్కోపిక్) ప్రొజెక్షన్స్ ఉంటాయి. వీటిని చాపలా పరిస్తే చిన్నపేగు వైశాల్యం దాదాపు 500 చదరపు అడుగుల పైమాటే! కానీ అవన్నీ కేవలం అర చదరపు మీటరు ప్రాంతంలో కుదించుకుపోయి ఉంటాయి. చిన్నపేగు లోని మొదటి భాగాన్ని డియోడనమ్ అంటారు. చిన్నపేగులోని ఎక్కువ భాగాన్ని ఇది ఆక్రమించి ఉంటుంది. ఎంజైములు ఇక్కడే స్రవిస్తాయి. ఇక్కడే సుక్రోజ్, మాల్టేజ్, లాక్టేజ్ విడుదల అయ్యి ఆహారాన్ని చక్కెర రూపంలోకి మారుస్తాయి. చిన్నపేగుల్లో స్రవించే పెప్టిడేజ్ అనే ఎంజైమ్ ప్రోటీన్లు అమైనో యాసిడ్స్‌గా మారుస్తుంది. లైపేజ్ అనే ఎంజైమ్ కొవ్వు పదార్థాలను గ్లిజరాల్, ఫ్యాటీ యాసిడ్లుగా మారుస్తుంది. లాక్టోజ్ అనేది పాలల్లో ఉండే చక్కెరపదార్థం. లాక్టేజ్ అనే ఎంజైమే లేకపోతే మన జీర్ణప్రక్రియలో పాలు లేదా పాలపదార్థాలు అరగనే అరగవు. అలా చేసుకోలేకపోతే కడుపులో గ్యాస్ నిండినట్లయి కడుపు ఉబ్బరం వంటి భావన కలుగుతుంది. కడుపు నిండుగా ఉన్నట్లుగా, అనారోగ్యంగాను ఉన్న ఫీలింగ్ ఉంటుంది. లాక్టోజ్ ఇన్‌టాలరెన్స్ అనే సమస్య ఉన్నప్పుడు పాలు జీర్ణం కాకపోవడంతో ఇలాంటి సమస్యలు ఏర్పడతాయి. కొందరిలో విరేచనాలు కూడా అయ్యే అవకాశం ఉంటుంది. ఆహారం డియోడనమ్‌లోకి చేరగానే... కొన్ని హార్మోన్ల ప్రభావంతో బైల్ ఉత్తేజితం కావడం, పాంక్రియాటిక్ స్రావాలు స్రవించడం జరుగుతుంది. కాలేయం, పిత్తాశయాల నుంచి 'బైల్' స్రావం డియోడనమ్‌కు చేరి... అక్కడున్న కొవ్వుముద్దల పరిమాణాన్ని చిన్న చిన్న గోళాల సైజుకు మారుస్తుంది. చిన్నపేగులు ఆహారాన్ని పూర్తిగా ఇంకిపోయేలా చేసుకోవాలంటే... అది అత్యంత చిన్న రేణువులుగా ఉండితీరాలి. అలా జరగనప్పుడు దాన్ని అజీర్ణం / అజీర్తిగా పరిగణించవచ్చు. జీర్ణప్రక్రియ అనేది క్రమంగా ఒకదానితో మరొకటి ముడిపడిన అత్యంత సంక్లిష్ట ప్రక్రియ. అందుకే జీర్ణ వ్యవస్థ ఓ అతి పెద్ద వ్యవస్థగా చెప్పవచ్చు. ఆ వ్యవస్థలోగాని, జీర్ణప్రక్రియల వరసల్లోగాని ఇక్కడైనా తేడా వస్తే అది అజీర్ణానికి దారి తీసి, ఒంటికి పట్టని పరిస్థితులు ఏర్పడతాయి. అలా ఆబ్సార్‌ప్షన్ సమస్య వస్తుంది.

**పరీక్షలు:** కొన్ని రక్తపరీక్షలు, మల పరీక్ష, ఎండోస్కోపీ, రేడియలాజికల్ పరీక్షలతో ఆహారం ఇంకకుండా పోవడానికి గల కారణాలను తెలుసుకుని, దానికి అనుగుణంగా చికిత్సలు చేయాల్సి ఉంటుంది.

**చికిత్స :** చికిత్సలో రకరకాల పోషకాలు (న్యూట్రియంట్స్, విటమిన్లు), ఖనిజ లవణాలు (మినరల్స్, ఎలక్ట్రోలైట్లు), ద్రవాలు (ఫ్లూయిడ్లు) చాలా అవసరం. అహారాన్ని ఇంకేలా చేసుకునే అబ్జార్‌ప్టివ్ సర్‌ఫేస్ (చిన్నపేగుల్లో నుంచి రక్తంలోకి ఆహారాన్ని శోషణ చేసే ఉపరితలం) దెబ్బ తిన్నా, అక్కడ సర్జరీ అవసరమయినా ఎక్కువ రోజుల పాటు చికిత్స అవసరమవుతుంది. అవసరాన్ని బట్టి పాంక్రియాటిక్ ఎంజైముల వంటి వాటిని నోటిద్వారా అందచేయాలి. కొన్ని సందర్భాలలో ఆహారనియమాలను ఖచ్చితంగా పాటింపజేయాల్సి రావచ్చు. సీలియాక్ వ్యాధి లేదా లాక్టోజ్ ఇన్‌టాలరెన్స్ వస్తే కొన్ని రకాల ఆహారపదార్థాలను ఎప్పుటికీ తీసుకోకూడదు. బ్యాక్టీరియా విచ్చలవిడిగా పెరిగి, ఇన్‌ఫెక్షన్ల వంటివి సర్వసాధారణంగా యాంటీబయాటిక్స్ వాడటం వల్ల తగ్గుతాయి. వీటి వాడకం వల్ల క్రిములు పోతాయి. క్రోన్స్ లింఫోమా, టీబీ వంటి వాటికి తగు చికిత్స అందించాల్సి ఉంటుంది. ప్రోబయోటిక్స్ వాడటం ద్వారా పేగులలో జీర్ణక్రియకు ఉపయోగపడే మంచి బ్యాక్టీరియా వృద్ధిచెంది పరిస్థితి బాగా చక్కబడుతుంది. మాల్ అబ్బార్‌ప్షన్‌లో ఈ కింద పేర్కొన్న లక్షణాలు మనకు కనిపిస్తాయి. అవి... ˇనీళ్ల విరేచనాలు (డయేరియా)ˇకడుపు ఉబ్బరంగా ఉండటంˇకడుపు పట్టేసినట్టుగా ఉండటంˇబరువు తగ్గడంˇఆయా విటమిన్లు, ఖనిజ లవణాల ఏయే అనారోగ్యాలు కనిపించాలో అవి కనిపించడం (ఉదాహరణకు ఐరన్ అందకపోవడం వల్ల రక్తహీనత (అనీమియా) ఏర్పడటంˇచర్మం పాలిపోయినట్లుగా కనిపించడం ˇజింక్ వంటి పోషకాలు అందకపోవడం వల్ల జుట్టు ఊడిపోవడం ˇవిటమిన్%--%ఏ అందక రేచీకటి రావడంˇవిటమిన్ కె లోపం కారణంగా రక్తస్రావం ఆగకపోవడంˇక్యాల్షియమ్ లోపం వల్ల ఆస్టియోపోరోసిస్ˇతీవ్రమైన నీరసం, నిస్సత్తువ వంటి లక్షణాలు కనిపిస్తాయి.

**కారణాలు :**ˇచిన్నపేగుల్లో ఏవైనా సమస్యలుంటే మాల్‌అబ్జార్‌ప్షన్ కు ప్రధానంగా అవి కారణం కావచ్చు. చిన్న పేగుల్లో సమస్య వల్ల...

అంటే కొందరిలో జియార్డియా అనే ఏకకణ జీవులు లేదా మరికొన్ని రకాల క్రిములు పేగుల్లోకి చేరడం, హెచ్ఐవీ, టీబీ, విపుల్స్ డిసీజ్ వల్ల పేగుల్లోంచి ఆహారం సరిగా రక్తంలో కలవకపోవచ్చు. దాంతోపాటు ఒక్కోసారి పేగుల్లో ఉండే బ్యాక్టీరియా విపరీతంగా పెరగడం వల్ల కూడా మాల్‌అబ్జార్‌ప్షన్ సమస్య రావచ్చు. ˇకొందరిలో తీవ్రమైన కాలేయ సమస్య ఉన్నప్పుడు, పేగుల్లోకి బైల్, పాంక్రియాటిక్ జ్యూస్ సరిగా ప్రవహించకపోవడం వల్ల కూడా ఆహారం సరిగా ఒంటపట్టకపోవచ్చు. ఇలాంటి సందర్భాల్లో మట్టి రంగులో విరేచనం అవుతుంది. ఇది ఒకింత జిగటగా ఉంటుంది.

**ˇవిటమిన్- కె తగ్గితే అప్పుడప్పుడు విరేచనంలో రక్తం కూడా కనపడవచ్చు.**

ˇకొంతమందికి గోధుమ సరిపడదు. ఇలా గోధుమ వల్ల అలర్జీ రావడాన్ని గ్లుటెన్ ఇన్‌టాలరెన్స్ అంటారు. (దీనినే సీలియాక్ వ్యాధి అంటారు). మరికొందరికి ఆవుపాలు, సోయాపాలు పడకపోవచ్చు. అలాగే... ఫ్రక్టోజ్ ఇన్‌టాలరెన్స్, క్రోన్స్ వ్యాధి, రేడియేషన్ ఎంటెరైటిస్, లాక్టోజ్, సుక్రోజ్ లోపించడం. పేగులలో ఉండే ఫిస్టులా, చిన్నపేగులు అతిగా స్పందిస్తూ ఉండటం, డైవర్టిక్యులోసిస్, లింఫోమా, ఐపీఎస్ఐడి వంటి పేగు క్యాన్సర్లు, ఇసినోఫిలిక్ గ్యాస్ట్రోఎంటిరైటిస్, సిస్టమిక్ ఎమిలోయిడోసిస్ వంటివాటితో పాటు, డయాబెటిస్, హైపర్‌థైరాయిడిజమ్ వంటి జబ్బులు కూడా మాల్‌అబ్జార్‌ప్షన్‌కి కారణం కావచ్చు. ˇకొన్ని రకాల మందులు సరిపడకపోవడం వల్ల కూడా మాల్‌అబ్జార్‌ప్షన్ సమస్య వస్తుంది.

# యాదాద్రి క్షేత్రం..

# సొబగుల సోయగం



అద్భుత శిల్పకళా నైపుణ్యంతో యాదాద్రిలో పంచనారసింహ క్షేత్రం రూపుదిద్దుకుంటోంది. ఆధారశిల నుంచి రాజగోపురం వరకు నల్లరాతి కృష్ణ శిలలతో నిర్మాణం అవుతున్న ఏకైక ఆలయంగా చరిత్రలో నిలిచిపోనుంది. ఇప్పటికే ప్రధాన ఆలయ పనులన్నీ పూర్తి చేసుకున్న స్వయం భూక్షేత్రం.. త్వరలోనే భక్తులకు పునః దర్శనం కల్పించే దిశగా తుది మెరుగులు దిద్దుకుంటోంది. ఈ ఆలయం భక్తులకు పురాణ ప్రాశస్త్య శోభను కలిగించనుంది. కృష్ణశిలలతో ఇప్పటికే ఆలయాన్ని అంతా నిర్మించారు. ఆలయానికి నలు వైపులా భక్తులను ఆకర్షించే విధంగా రాతి విగ్రహాలను ఏర్పాటు చేశారు.

**నలు దిక్కులా రాతి విగ్రహాలు :** లక్ష్మీనరసింహస్వామి ఆలయ పునఃనిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి. ప్రధానాలయాన్ని పురాణ ప్రాశస్త్యమైన రాతి శిలా సౌరభాలను అద్దుతున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు అడుగడుగునా ఆధ్యాత్మిక చింతన కలిగే విధంగా తీర్చిదిద్దుతున్నారు. ఇందులో భాగంగానే ప్రధానాలయ మండపానికి నలుదిక్కులా విమానాలు, ప్రాకార మండపాలపై దేవదేవుడు నృసింహుడి ఇష్టవాహనమైన గరుత్మంతుడి విగ్రహాలను, ఆ విగ్రహాలకు ఇరువైపులా సింహం, శంకుచక్ర నామాలు ఏర్పాటు చేశారు. రెండున్నర అడుగుల ఎత్తుతో గరుత్మంతుడి విగ్రహాలు, ఒకటిన్నర అడుగు ఎత్తుతో సింహపు విగ్రహాలు, శంకు, చక్ర, తిరునామాలను అమర్చారు.

**లోపలి సాలహారాల్లో విగ్రహాల బిగింపు** ప్రధాన ఆలయ మొదటి ప్రాకారంలోని సాలహారాల్లో శ్రీత్రిదండి చినజీయర్ స్వామి సలహాలు, సూచనలతో దేవతా మూర్తుల విగ్రహాలను బిగించే ప్రక్రియను ఇటీవల పూర్తి చేశారు. ప్రధాన ఆలయం మొదటి ప్రాకారంలో సాలహారాల్లో 93 విగ్రహాలను బిగించారు. ఇందులో ప్రధానంగా దశవతారాలు, అష్టలక్ష్మి, నృసింహస్వామి, ఆళ్వారులు, నారాయణమూర్తి వంటి విగ్రహాలను అమర్చారు. ఈ అంతర్, బాహ్య ప్రాకార మండపాల పైభాగంలోని సాలహారాల్లో విగ్రహాలను బిగించాల్సి ఉంది. సుమారు 150 విగ్రహాలు ప్రస్తుతం ఆళ్లగడ్డలో తయారు అవుతున్నాయి. వీటిని ఆలయ ప్రారంభం వరకు బిగించనున్నారు.

**రాజగోపురాల ముందు..** ఆలయానికి నలు దిశలుగా పంచ, సప్త తల రాజగోపురాలను నిర్మించారు. ఈ రాజగోపురాలకు ముందు భాగంలో ప్రత్యేక ఆకర్షణీయంగా రాతి విగ్రహాలను ఏర్పాటు చేశారు. తూర్పు, పడమర రాజగోపురాల ముందు భారీ ఏనుగులు, ఉత్తర, దక్షిణ రాజగోపురాల ముందు భాగాల్లో రాతితో చెక్కిన భారీ సింహం విగ్రహాలను అమర్చారు. తూర్పు రాజగోపురం నుంచి భక్తులు ఆలయంలోకి ప్రవేశించి పడమటి రాజగోపురం నుంచి బయటికి వచ్చే సమయంలో ఈ భారీ ఏనుగు విగ్రహాలు కనువిందు చేయనున్నాయి.

ఇక ఆలయానికి దక్షిణ, ఉత్తర రాజగోపురాల దిక్కుల్లో పర్యటించే సమయంలో సింహం విగ్రహాలు భక్తులను ఆధ్యాత్మిక పారావశ్యంలోకి ముంచెత్తనున్నాయి. ఆలయ సన్నిధిలోని బ్రహ్మోత్సవ మండపం, వేంచేపు మండపం, పుష్కరిణి మండపాలపై ఇప్పటికే గరుత్మంతుడి విగ్రహాలను బిగించారు.

# వై.ఎస్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి టిపిసిసి అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) స్వర్గీయ డా. వై యస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా నర్సాపూర్ పట్టణంలో అయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన టీపిసిసి రాష్ట్ర ప్రతినిధి ఆంజనేయులు గౌడ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల కోసం సీఎంగా వైఎస్ చేపట్టిన పథకాలు చిరస్మరణీయమైనవని చెప్పారు. అందుకే ఆయనకు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా, విశ్వవ్యాప్తంగా అశేషంగా అభిమానులున్నారని తెలిపారు.రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేద కుటుంబాలకు నాణ్యమైన వైద్యం అందేలా ఆరోగ్యశ్రీ వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు అన్నారు.తన హయాంలో రైతులకు అండగా నిలిచిన అనేక సాగునీటి ప్రాజెక్టులతో పాటు, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం, ఇందిరమ్మ ఇళ్ల పథకం అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారు అని తెలిపారు.

డాక్టర్ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి మరణం తెలుగు రాష్ట్రాలతో పాటు ఈ దేశానికి మార్గదర్శనం చూయించే నాయకుడిని కోల్పోయినట్టుగా అయ్యింది.వ్యవసాయం, సంక్షేమం, విద్య, వైద్యం సాంకేతిక పరమైనటువంటి విషయాల్లో చాల ముందు చూపు కలిగిన నాయకుడిని కోల్పోవడంతో ప్రజలకు తీరని నష్టం వాటిల్లింది అన్ని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్ మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ గుప్తా నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వాన్ నర్సాపూర్ మండలం అధ్యక్షులు మల్లేష్ నర్సాపూర్ మైనారిటీ సెల్ అధ్యక్షులు అజ్మత్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ రషీద్ దేవిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి మాజీ యువజన మండల అధ్యక్షుడు మాజీ సర్పంచ్ సునీత వెంకట్ గౌడ్ రాజీనామా..!!!




మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) నర్సాపూర్ శాసనసభ్యులు చిలుముల మదన్ రెడ్డి కి టికెట్ కేటాయించకపోవడంతో బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు మీడియా సమయంలో తెలిపిన కొల్చారం మండలం మాజీ యువజన అధ్యక్షుడు మాజీ సర్పంచ్ సునీత వెంకట్ గౌడ్ (గజిని ) సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ స్థానాలను 115 మంది అభ్యర్థులను ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు నర్సాపూర్ టికెట్ పెండింగ్లో పెట్టడంతో భాగోత్వానికి గురై బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు నర్సాపూర్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చిలుముల మదన్ రెడ్డికి టికెట్ కేటాయించకపోతే మండల వ్యాప్తంగా బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉటాహుతిగా రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నారని వారు తెలిపారు ఇప్పటికైనా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు స్పందించి వెంటనే నర్సాపూర్ శాసనసభ్యులుగా చిలుముల మదన్ రెడ్డికి బి ఆర్ఎస్ పార్టీ నుంచి టికెట్ కేటాయించాలని వారిని కోరారు నర్సాపూర్ శాసనసభ్యులు మదన్ రెడ్డికి భారీ మెజార్టీతో గెలిపించి మీకు ముచ్చటగా మూడోసారి హైట్రిక్ సాధించి నర్సాపూర్ ముద్దుబిడ్డను చిలుముల మదన్ రెడ్డిని మీకు బహుమతిగా ఇస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు నర్సాపూర్ నియోజకవర్గంలో 10 సంవత్సరాలలో ఎక్కడలేని విధంగా ఎన్నో సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు చేసిన ఏకైక నాయకుడు చిలుముల మదన్ రెడ్డి ఆ నాయకుడికి కాదని ఎవరికైనా టికెట్ కేటాయిస్తే ఊరుకునే ప్రసక్తి లేదని కొల్చారం మండలం గౌడ సంఘం అధ్యక్షుడు మాజీ సర్పంచ్ సునీత వెంకట్ గౌడ్ (గజిని ) డిమాండ్ చేశారు.

## తెలుగు ప్రజల గుండెల్లో తిరుగులేని నేత వైఎస్ రాజన్నకు ఘన నివాళులు అర్పించిన

**-వైఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వైసీపీ సీనియర్ నాయకులు బత్తిన విజయ్ కుమార్**

**డాక్టర్ వైయస్సార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భారీ అన్నదానం**



నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్)ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేదల పాలేటి పెన్నిధి, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసినది దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ రాజశేఖర్రెడ్డి ఒక్కరేనని వైయస్సార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వైసిపి సీనియర్ నాయకులు బత్తిన విజయ్ కుమార్



పేర్కొన్నారు. మనం కష్టాల్లో ఉన్నప్పుడు సహాయం చేసిన వాళ్ళను దేవుడు అంటాం. ఆపద్బాంధవుడు అంటాం. అలా దేవుడిలా, ఆపద్బాంధవుడిలా లక్షలాదిమందిని ఆదుకున్న వ్యక్తి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని బత్తిన విజయ్ కుమార్ అన్నారు. శనివారం గూడూరు పట్టణంలోని. దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు మహిళలు లతో కలిసి వైఎస్సార్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. నిరుపేదలకు ఆయన చేతులమీదుగా ఆహారం వడ్డించారు.అనంతరం ఆయన మాట్లాడుతూనిరుపేదల గుండె చప్పుడు ఎరిగిన వ్యక్తిగా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి మరణం తరువాత కూడా వారి గుండెల్లో కొలువైన మహోన్నత నాయకుడు డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారని ఆయన చేసిన సేవలని స్మరించుకున్నారు. ఆయన తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అడుగుజాడల్లో గౌరవ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి తన తండ్రి ఆశయాలను పుణికి పుచ్చుకొని గొప్ప సంక్షేమ పథకాలను అందిస్తూ రాజన్న పాలనకు దీటుగా జగనన్న పరిపాలిస్తున్నాడని అన్నారు.అనంతరం పలువురు మాట్లాడుతూ బత్తిని విజయ్ కుమార్ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు . ప్రజలకు మరెన్నో సేవా కార్యక్రమాలు చేసిన ఉన్నత శిఖరాలకు ఎదగాలని పార్టీని నమ్ముకుని ఏది ఆశించకుండా ప్రజలకు సేవ చేయడం అభినందనీయమని ఇలాంటి మంచి మనసు నూటికో కోటికో కొంతమందికే వస్తుందని అలాంటివారిలో బత్తిన విజయ్ కుమార్ ఒకరని ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైయస్ రాజశేఖర్ రెడ్డికి ఘనంగా నివాళులు



మంథని( ప్రశ్న న్యూస్ )మంథని నియోజక వర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్ , ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంతిని సత్యం, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికారి కిషన్ జి మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి 2003లో సుదీర్ఘ పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీని 2004 -2009లో రెండు పర్యాయాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకు వచ్చారని గుర్తు చేశారు. నాయకులు వై ఎస్ ఆర్ సోనియా గాంధీ ప్రోత్సాహంతో ముఖ్యమంత్రిగా పదవి చేపట్టి మొదటి సంతకం ఉచిత విద్యుత్ ఫైల్ మీద చేయడం జరిగిందని అన్నారు.ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసినటువంటి ఘనత రాజశేఖర్ రెడ్డిది కాంగ్రెస్ పార్టీదని అన్నారు. రాజశేఖర్ రెడ్డి అంటే సంక్షేమమని ఆరోగ్యశ్రీ 108, అత్యవసర అంబులెన్స్ సర్వీస్, మహిళలకు పావల వడ్డీకి రుణాలు, అభయాస్తం, జలయజ్ఞం ,ఇందిరమ్మ ఇల్లు ,పశుక్రాంతి ,ఇందిరా జలప్రభ వంటి కార్యక్రమాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడ్డాయని తెలిపారు.ఆ మహనీయుని ఆశయం రాహుల్ గాంధీనీ ప్రధానమంత్రి చేయడమేనని ఆయన ఆశయ సాధనం కోసం శ్రీధర్ బాబు నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేస్తామని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పోలు శివ, ఓడ్నాల శ్రీనివాస్ ,పెంద్రు రమ,ఆయిలి శ్రీనివాస్, కుడుదుల వెంకన్న, రావికంటి సతీష్ ,పెరవీణ లింగయ్య ,వేల్పుల రాజు, దొరగొల్ల శ్రీనివాస్ ,రాం రాజశేఖర్, బూడిద శంకర్, మంథని సురేష్, ముజీబ్, ఆగే రమేష్ ,మంథని శ్రీనివాస్ ,అనిల్ రెడ్డి, కుడుదుల మహదేవ్, ఎరుకల రమేష్ బాబు, ఎల్లంకి వంశీ ,జనగామ సడవలి, లింగయ్య గౌడ్,పోరంల రంజిత్, పోగుల సాగర్, గుండేటి రాజశేఖర్, శ్రీధర్, నారెడ్ల కిరణ్, మంథని రాజేశం, కొయ్యల వినయ్,ఆరేల్లి కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టిలో మాణిక్యం రాచపాలెం విద్యార్థికి ఐఐటి సీటు



ఓజిలి (ప్రశ్న న్యూస్) ఓజిలి మండలంలోని రాసపాలెం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ బందిల గణేష్ కుమారుడు సుధీర్ కుమార్ ఇటీవల జరిగిన 2023జేఈఈ అడ్వాన్స్ పరీక్షలో ఎస్సీ క్యాటగిరి నందు పి 522 ర్యాంక్ సాధించగా జమ్మూ ఐఐటి యూనివర్సిటీలో ఈసీఈ బ్రాంచ్ వచ్చింది. అదేవిధంగా మధ్యప్రదేశ్ భూపాల్ ఐఐటి యూనివర్సిటీలో ఐ ఏ ఈ బ్రాంచ్ అవకాశం వచ్చింది. విద్యార్థి సుధీర్ కుమార్ సీబీఎస్సీ ఫస్ట్ క్లాస్ నుండి టెన్త్ వరకు చిల్లకూరు లిటిల్ ఏంజెల్ చదివాడు ఇంటర్మీడియట్ నరసింహ కొండ నారాయణ ఐఐటి కాలేజీలో పూర్తి చేశాడు ఐఐటి ర్యాంక్ సాధించినందుకు నారాయణ విద్యా సంస్థ విద్యార్థి సుధీర్ కుమార్ కు శుభాకాంక్షలు తెలియజేసింది.

## బిఆర్ఎస్ లో చేరిన వడ్డెర సంఘం జిల్లా వైస్ ప్రెసిడెంట్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్



మంథని( ప్రశ్న న్యూస్) వడ్డెర సంఘం పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు కుంట పోచం మైదుపల్లి గ్రామం నుండి పదిమంది యువకులతో కాంగ్రెస్ పార్టీ నుండి టిఆర్ఎస్ పార్టీలో చేరారు.పెద్దపెల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు వడ్డెర సామాజిక వర్గ నేతలకు పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు.

## ఘనంగాస్వచ్ఛఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ జన్మదిన వేడుకలు



నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) స్వచ్ఛఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి..గూడూరు పట్టణంలోని కరణాలవీధిలో ఉన్న పీ.ఎస్సార్ నివాసంలో వారి అభిమానులు,నాయకులు,ఉద్యోగులు అందరూ కలిసి కేక్ కట్ చేసి సంబరాలు



జరుపుకున్నారు.పట్టణంలోని కరణాలవీధిలో ఉన్న వైకాపా నేత పొనకా శివకుమార్ రెడ్డి నివాసంలో స్వచ్ఛఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.పొనకా దంపతుల అభిమానులు,వైకాపా నాయకులు,పీ.ఎస్సార్ సంస్థల ఉద్యోగులందరూ కలిసి ఇంటివద్ద భారీ కేక్ ను కట్ చేశారు.

అక్కడి వారందరికీ పంచిపెట్టారు..పొనకా దంపతులు స్థానికంగా లేనప్పటికీ వారి అభిమానులు వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా అభిమానులు గోపాల్ యాదవ్,ముని,సాయి తదితరులు మాట్లాడుతూ...దేవసేనమ్మ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. వారికి తాము శుభాకాంక్షలు చెబుతున్నామని వివరించారు.ఈ వేడుకల్లో నాయకులు ,అభిమానులు కోదండరామయ్య, సురేష్ రెడ్డి, హాషిమ్, ఇమ్రాన్, వాసు దేవరాజు, శ్రీరామ్ కుమార్, రాహుల్, అశోక్, సురేంద్ర, సూర్య ,వసీం, సందాని, ఉద్యోగులు, పలువురు ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో కూచిపూడి నృత్య ప్రదర్శన అదుర్స్



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) మాదాపూర్ లోని శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం భరతనాట్యం,కూచిపూడి నృత్యాలు ఎంతగానో అలరించాయి.బెంగళూరుకు చెందిన భరతనాట్య కళాకారిణి కుమారి రజిత కృష్ణ నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. అందులో భాగంగా మహాదేవ సుతం,రామాయణ శబ్దం, ఎవడెయ్ ఓ భామ పదం, కదనాకుతూహల తిల్లాన అంశాలను ప్రదర్శించి మెప్పించారు. మయూరి కూచిపూడి నృత్యాలయ శ్రీదేవి వారి శిష్య బృందం గణేశా పంచరత్న, శరణుసిద్ధి, కూచిపూడి సలాం, వేదములెయ్ నీ నివాసమంతా, ఒకపరి కొకపరి, కృష్ణ శబ్దం, పలుకీ బంగారమయేహ్నా, తిల్లాన తదితర అంశాలను నందిత రాజనాల ,పల్లవి, అర్చన ,మనస్విని, సహస్ర, ఆశ్రిత, సంయుక్త, విరూప, లౌక్య, దీక్షిత,కార్తీక ,ప్రదీక్ష లు ప్రదర్శించిన కళారూపాలు వీక్షకులను కనువిందు చేశాయి.

## రైతే రాజైతే పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న టీపిసిసి అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ లోని దస్పల్లా హొటల్లో జరిగిన కార్యక్రమంలో మెదక్ కాంగ్రెస్ నేత టీ పిసిసి అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేతలు కార్యక్రమంలో పాల్గొనడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొని రైతే రాజైతే అనే పుస్తక ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా టిపిసిసి అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేద కుటుంబాలకు నాణ్యమైన వైద్యం అందేలా ఆరోగ్యశ్రీ వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కి దక్కుతుందని వారు తెలిపారు రైతులకు అండగా నిలిచిన అనేక సాగునీటి ప్రాజెక్టులతో పాటు ఫీజు రియంబర్స్మెంట్ పథకాలను ఇందిరమ్మ ఇళ్లను అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి దక్కుతుందని టీ పిసిసి అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ కొనియాడాడు.

## బిల్డింగ్ పై నుండి పడి వ్యక్తి దుర్మరణం



మంథని (ప్రశ్న న్యూస్ ) మంథని మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ లో బిల్డింగ్ బిల్డింగ్ పై నుండి ప్రమాదవశాత్తు పడి దుర్మరణం చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. మంథని పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం ఉదయం ఏడు గంటల ప్రాంతంలో శ్రీరామ్ నగర్ కాలనీ లో రాళ్లబండి దామోదర్ ఇంటి నిర్మాణం పనికి నీళ్లు పడుతున్న క్రమం లో పోచమ్మవాడకు చెందిన ఎడ్ల శంకరయ్య ప్రమాద వశత్తు క్రింద పడి గాయలతో మరణించాడు. అతని భార్య పద్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నామని మంథని ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు.

# చెల్లి హంతకురాలు

### బాయ్ ఫ్రెండ్ తో కలిసి ఘాతకం

### వీడిన మిస్టరీ

### ఆర్మూర్ బాల్కొండ రహదారిపై అరెస్ట్




జగిత్యాల (ప్రశ్న న్యూస్) రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ దీప్తి అనుమానస్పద మృతి మిస్టరీ వీడింది. చెల్లే హంతకురాల ని పోలీస్ విచారణలో తేలింది. బాయ్ ఫ్రెండ్ తో కలిసి ఈ ఘాతుకానికి పాల్పడిందని పోలీసులు వెల్లడించారు. అయితే ఈ హత్య కావాలని చేసింది కాదన్నారు. ఈ మేరకు శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ట్రాఫిక్ ఇన్స్టిట్యూట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జగిత్యాల జిల్లా ఎస్పీ భాస్కర్ వివరాలు వెల్లడించారు. బీటెక్ నాలుగు సంవత్సరాలు పూర్తయి చందన గత కొద్ది రోజుల నుండి కోరుట్ల లోని తన ఇంటి వద్దనే ఉంటుందన్నారు. తన బాయ్ ఫ్రెండ్



అయినా షేక్ సుల్తాన్ కు చందన ఫోన్ చేయగా అప్పుడప్పుడు కోరుట్ల కు వచ్చి చందనను కలుస్తుండేవాడన్నారు. ఈ క్రమంలో 19 న కోరుట్ల కు ఉమర్ వచ్చినప్పుడు చందన ఉమర్ తో మన పెళ్లికి ఇంట్లో ఒప్పుకోరని, బయటికి పోయి పెళ్లి చేసుకుందామని చెప్పగా అందుకు ఉమర్ జాబ్, డబ్బులు లేకుండా బయటకు వెళ్లి ఎలా జీవిస్తామని చందనను ఉమర్ అడగగా లేదు.. మనం ఏదైనా సరే పెళ్లి చేసుకోవాలని చందన ఉమర్ కు చెప్పగా ఉమర్ వాట్సాప్ కాల్ ద్వారా తన కుటుంబ సభ్యులైన తల్లి సయ్యద్ ఆలియా మహబూబ్, చెల్లె ఫాతిమా, తన ఫ్రెండ్ అయిన హఫీజ్ తో కలిసి చందన తో మాట్లాడినట్లు తెలిపారు. తర్వాత రెండు రోజులకు చందన ఉమర్ కు ఫోన్ చేసి మా ఇంట్లో బంగారం డబ్బులు బాగా ఉన్నాయని వాటిని తీసుకెళ్లి మనం పెళ్లి చేసుకొని బతుకుదామని. చెప్పిందన్నారు. అప్పుడు ఉమర్ కూడా తన కుటుంబ సభ్యులకు చందన వద్ద పెద్ద మొత్తంలో బంగారం, డబ్బులు ఉన్నాయని చెప్పిందని ఎస్పీ వెల్లడించారు. పథకంలో భాగంగా చందన ఉమర్ కు 28 న తన తల్లిదండ్రులు హైదరాబాదులోని ఒక ఫంక్షన్ కి వెళ్తున్నట్లు, అక్క దీప్తి తో ఇద్దరమే ఉంటామని ఉమర్ కు చెప్పి రమ్మని చెప్పిందన్నారు. 28 న ఉదయం 7 గంటల సమయంలో ఉమర్ తన కారులో హైదరాబాదు నుండి బయలుదేరి 11:00 గంటలకు కోరుట్ల కు చేరుకున్నాడన్నారు. పథకం ప్రకారం చందన వోడ్కా అక్కకు త్రాగించి తను పడుకున్న తర్వాత రాత్రి అందాద 02:00 సమయంలో ఉమర్ కు తన ఇంటికి రమ్మని మెసేజ్ చేయగా ఉమర్ చందన ఇంటి వెనకాల కారును పార్కు చేసి ఇంటి వెనకాల గేటు నుండి ఇంటిలోకి ప్రవేశించినట్లు వివరించారు. తన ఇంటి బీరువాలో ఉన్న బంగారు ఆభరణాలు, డబ్బులు సర్దుతుండగా అలికిడికి అక్క దీప్తి లేచి వచ్చి నువ్వు ఏం చేస్తున్నావే అని అరుపులు అరవగా, టేప్ లతో చందన, ఉమర్ లు ఇద్దరు కలిసి దీప్తి ముక్కు, మూతికి స్కార్ఫ్ చుట్టి, చున్నీతో చేతులు కట్టేసి, మూతి, ముక్కుపై టేపును అంటించి చనిపోయిందని నిర్ధారించుకున్న తర్వాత కట్లన్నీ విప్పేసి మందు త్రాగి చనిపోయిందని నమ్మించే విధంగా సీన్ క్రియేట్ చేసి డబ్బు, నగలుతో ఇంటి నుండి పారిపోయినట్లు తెలిపారు. సంచలనం సృష్టించిన ఈ కేసును త్వరగా చేదించేందుకు మెట్పల్లి డీఎస్పీ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కోరుట్ల సిఐ ప్రవీణ్ కుమార్, ఐదు బృందాలుగ్ కోరుట్ల, మేడిపల్లి, కథలాపూర్ సిబ్బందితో ఏర్పాటు ఏర్పాటు చేసి గాలించడం జరిగిందన్నారు. ఐదుగురు నిందితులంత కలిసి మహారాష్ట్ర వైపు పారిపోతున్నారని సాంకేతిక పరిజ్ఞానం ద్వారా సమాచారం అందుకున్న కోరుట్ల పోలీసులు ఆర్మూర్ – బాల్కొండ రూట్లోని జై వీర్ తేజ దాబా వద్ద వీరిని అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నట్లు ఎస్పి భాస్కర్ వెల్లడించారు. దీప్తి కేసులో మొదటి ముద్దాయిగా బంక చందన తో పాటు ప్రియుడు ఉమర్ షేక్ సుల్తాన్, ప్రియుని తల్లి సయ్యద్ అలియా మహబూబ్, షేక్ అసియా ఫాతిమా, ప్రియుని సోదరి, స్నేహితుడు హాఫీజ్ లను నిందితులుగా కేసు నమోదు చేసినట్లు ఎస్పి తెలిపారు. ఖరీదైన బంగారం నగలు, నగదు స్వాధీనం. బంగారు వడ్డానంలు – 2, పెద్ద బంగారు హారం %-- 1, % పెద్ద బంగారు గాజుల జత – 3, ఒక బంగారు కంకణం, చిన్న హారాలు–1, ఒక లక్ష రూపాయల నగదు, వారి సెల్ ఫోన్లు, ఒక కారును నిందితుల నుండి స్వాధీనపరచుకున్నట్లు ఎస్పి పేర్కొన్నారు.

కాగా ఒక యువతి, ఒక యువకుడు కోరుట్ల బస్టాండ్ వద్ద నిలబడి నిజామాబాద్ వైపు బస్సు ఎక్కినట్లు వచ్చిన కథనాలు, చందన వారి ప్రియుడివి కావా అని, నిందితులు కారులో వెళితే బస్ స్టేషన్ సిసి ఫుటేజ్ లు వైరల్ అయిన విషయాన్ని కొందరు పాత్రికేయులు ప్రశ్నించగా, అది తాము విడుదల చేసింది కాదని, వాటిని వెంటనే తొలగించడంతోపాటు వైరల్ చేయవద్దని, సంబంధం లేని వారి ఇరువురి ప్రైవసీ భంగం కలిగించకూడదని జిల్లా ఎస్పీ మీడియాకు సూచించారు. పోలీస్ ఆఫీసర్, సిబ్బందిని ను అభినందించిన ఎస్పి. ఈ రెండు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన కేసు చేధనలో చాకచక్యంగా వ్యవహరించిన మెటుపల్లి డీఎస్పీ రవీందర్ రెడ్డి, కోరుట్ల సిఐ ప్రవీణ్ కుమార్, కోరుట్ల ఎస్ ఐ కిరణ్, మేడిపల్లి ఎస్ ఐ చిరంజీవి, కథలపూర్ ఎస్ ఐ కిరణ్ కుమార్ పోలిస్ కానిస్టేబుళ్లు విజయ్, పురుషోత్తమ్, శ్రీను నాయక్ లను ఎస్పి భాస్కర్ అభినందించారు.

## మిమ్మల్ని మరువలేక పోతున్నాం రాజన్న

**నంద్యాల** దివంగత నేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా నంద్యాల ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన 14వ వర్ధంతి కార్యక్రమంలో రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. అనంతరం శ్రీనివాస సెంటర్ లోని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ వర్ధంతి వేడుకల్లో ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి ఎమ్మెల్సీ విశాఖ భాషా మార్క్ ఫీడ్ చైర్మన్ పి పి నాగిరెడ్డి , మున్సిపల్ చైర్మన్ మా బున్నీసా, వారితోపాటు గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్, వైఎస్ఆర్సిపి జోనల్ ఇన్చార్జి బిలావత్ శంకర్ నాయక్ మానుపాటి అంజి పాల్గొని రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణం లోని వైయస్సార్సీపివార్డు కౌన్సిలర్లు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మీరులేని లోటు తీర్చలేనిది జగన్

**కడప :** దివంగత మహానేత వైస్ రాజశేఖర్రెడ్డి 14వ వర్ధంతి. ఈ సందర్భంగా ఆయన తనయుడు, ఏపీ సీఎం వైఎస్ జగన్.. తండ్రితో ఉన్న అనుబంధాన్ని, ప్రజలకు ఆయన సేవలను మరోసారి గుర్తుచేసుకున్నారు. నాన్నామీరు లేని లోటు ఎన్నటికీ తీర్చలేనిది అంటూ భావోద్వేగంతో ట్వీట్ చేశారు. భౌతికంగా మా మధ్య లేకపోయినా ప్రజల గుండెల్లో చిరకాలం జీవించే లీడర్ వైఎస్ వైఎస్ రాజశేఖర్రెట్టి అన్నారు. ఆయన పట్ల ప్రజలకున్న ప్రేమాభిమానాలే.. తనకు కొండంత అండగా నిలిచాయని చెప్పారు. తండ్రి ఆశయాలే తనను నడిపిస్తున్నాయన్నారు. సంక్షేమం, సమగ్రాభివృద్ధి లక్ష్యాల సాధనలో ఆయన చేయిపట్టి నడిపిస్తున్నారని చెప్పారు. వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పిస్తున్నాను నాన్న అంటూ వైఎస్ జగన్ ట్వీట్ చేశారు. వైఎస్ఆర్ కడప జిల్లా ఇడుపులపాయలో వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమాలు జరుగుతున్నాయి. వైఎస్ కుటుంబ సభ్యులతో పాటు వైఎస్ఆర్ అభిమానులు ఇడుపుపాలయ తరలివెళ్తున్నారు. వైఎస్ఆర్కు నివాళులు అర్పించేందుకు వచ్చిన వారితో ఇడుపులపాయలోని వైఎస్ఆర్ ఘాట్ ప్రాంగణం కిక్కిరిసింది. ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద షర్మిల, ఆమె తల్లి విజయమ్మ నివాళి అర్పించారు. మహానేత మన నుంచి వెళ్లిపోయి 14 ఏళ్లు పూర్తయినా ప్రజల గుండెల్లో ఆయన ఇంకా నిలిచే ఉన్నారని చెప్పారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా కోట్లాది మంది హృదయాల్లో నిలిచిపోయారని తెలిపారు. రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత వైఎస్ రాజశేఖర్రెడ్డిదే అని చెప్పారు. సీఎం జగన్ ఇడుపులపాయలో వైఎస్ఆర్ నివాళులు అర్పించిన తర్వాత.. పులివెందులలో పలు అభివృద్ధి కార్యాక్రమాల్లో పాల్గొనాల్సి ఉంది. కానీ రేపు లండన్ పర్యటనకు వెళ్తుండటంతో అధికారిక కార్యక్రమాలను రద్దు చేసుకున్నారు. ఇడుపులపాయ నుంచి నేరుగా తాడేపల్లి క్యాంప్ కార్యాలయానికి వెళ్తారు సీఎం జగన్.

## వైఎస్ను గుర్తు చేసుకున్న పార్టీ నేతలు

**విజయవాడ :** తాడేపల్లిలోని వైఎస్ఆర్సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ రాజశేఖరరెడ్డి 14వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు వైఎస్ఆర్సీపీ నేతలు. ఈ సందర్భంగా వైఎస్ఆర్కు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సజ్జల రామకృష్ణారెడ్డితోపాటు మంత్రులు జోగి రమేష్, మేరుగ నాగార్జున, ఎమ్మెల్యేలు, పార్టీకి చెందిన ఇతర నేతలు పాల్గొన్నారు. వైఎస్ వర్ధంతి సందర్భంగా స్వచ్ఛంద కార్యక్రమాలు కూడా చేపట్టారు పార్టీ శ్రేణులు. 14ఏళ్ల క్రితం... సరిగ్గా సెప్టెంబర్ 2న ఇదే రోజున తెలుగు ప్రజలకు ఊహించని షాక్ తగిలిందన్నారు ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి. వైఎస్ఆర్ ప్రయాణించిన విమానం కనిపించలేదన్నారు. ఆయన ఎక్కడికి వెళతారు.. కచ్చితంగా వస్తారని ఒక ధీమాతో ఉన్నామన్నారు. కానీ దురదృష్టం వెంటాడి.. ఆయన నిష్క్రమించారని చెప్పారు. ఆయన ఇకలేరన్న వార్త... చాలా మంది గుండెలు పగిలేలా చేసిందన్నారు. మహానేత లేరన్న బాధ తట్టుకోలేక ఎంతో మంది ప్రాణాలు విడిచారని గుర్తుచేసుకున్నారు. ప్రజల కోసం వైఎస్ఆర్ ఎంతో చేశారన్నారు సజ్జల రామకృష్ణారెడ్డి. మంచి మనసు, దానికి తగ్గ తెలివి ఉంటే.. ఒక వ్యక్తి ఏదైనా చేయగలడని వైఎస్ఆర్ నిరూపించారన్నారు. ఒక పాలకుడిగా... ప్రజల జీవితాలపై ఎంతో ప్రభావం చూపగలరు అనడానికి వైఎస్ఆర్ ఒక ఉదాహరణ అన్నారు. ప్రజాసంక్షేమం కోసమే పాటుపడిన ఆయన... కోట్లాది ప్రజల గుండెల్లో చిరస్థానం సంపాదించారు. ప్రజలంతా ఆయన కుటుంబ సభ్యులే అనుకున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం కలలు కనడమే కాకుండా... ఆచరణలోకి తీసుకొచ్చారన్నారు. రాష్ట్రాన్ని దేశంలో తలమానికంగా నిలబెట్టారు. ఇంకా.. 200 ఏళ్లు అయినా ప్రజలకు వైఎస్ఆర్ చేసిన సేవ మర్చిపోలేదని అన్నారు. వైఎస్ఆర్ మరణం తర్వాత అలుముకున్న చీకటిని తొలగించేందుకు... ఆయన తనయుడు జగన్ ఒక వెలుగు రేఖలా ప్రజల ముందుకొచ్చారన్నారు.

## తుమ్మల ఇంటికి పొంగులేటి

**ఖమ్మం :** ఖమ్మం జిల్లా రాజకీయాలు రసవత్తరంగా సాగుతున్నాయి. కాంగ్రెస్లోకి తుమ్మల నాగేశ్వరరావును ఆహ్వానిస్తున్నారు ఆపార్టీ నేతలు. ఇప్పటికే రేవంత్రెడ్డి తుమ్మల ఇంటికి వెళ్లి.. ఆయన్ను పార్టీలోకి ఆహ్వానించారు. ఇప్పుడు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్రెడ్డి కూడా తుమ్మల నాగేశ్వరరావు ఇంటికి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ చేరమని ఆయన్ను ఆహ్వానించారు. అయితే, ఖమ్మం జిల్లా ప్రజలు, అనుచరుల అభిప్రాయం మేరకే తాను నిర్ణయం తీసుకుంటానని తుమ్మల స్పష్టం చేశారు. తుమ్మల ఇంటికి వెళ్లి పొంగులేటి శ్రీనివాసరావు.. బీఆర్ఎస్ ప్రభుత్వ తీరుపై విమర్శలు గుప్పించారు. ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశంతోనే బీఆర్ఎస్లో చేరానన్నారు పొంగులేటి. కానీ, బీఆర్ఎస్... పొమ్మనలేక పొగబెట్టే కార్యక్రమం చేసిందని ఆరోపించారు ఆయన. ముందు తనను సాగనంపి.. ఇప్పుడు తుమ్మలను అవమానిస్తున్నారన్నారు. ఆయనే పార్టీలో నుంచి వెళ్లిపోయేలా చేస్తున్నారని మండిపడ్డారు. సీఎం కేసీఆర్ అపాయింట్మెంట్లు కూడా ఇవ్వకుండా ఇబ్బందిపెట్టిన రోజులు ఉన్నాయన్నారు పొంగులేటిజ. వీనాశకాలే విపరీత బుద్ధి అన్నట్టు బీఆర్ఎస్ పతనం మొదలైందని... రాబోయే కురుక్షేత్రంలో కౌరవ పక్షాన ఉన్న వారికి ఓటమి తృపదన్నారు. ప్రజాక్షేత్రంలో వారు శిక్షకు అర్హులని చెప్పారు. ఖమ్మం జిల్లాలో పదికి పది స్థానాలు గెలిచి చూపిస్తామన్నారు పొంగులేటి. తుమ్మల మనస్ఫూర్తిగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్నని చెప్పారు పొంగులేటి శ్రీనివాసరావు. తుమ్మల రాక కోసం కాంగ్రెస్ పార్టీ ఎదురుచూస్తోంది చెప్పారు. అయితే, ఏ పార్టీలో చేరాలన్నది తుమ్మల సింగిల్గా తీసుకునే నిర్ణయం కాదన్నారు. తాను కూడా పార్టీ మార్పుపై సింగిల్గా నిర్ణయం తీసుకోలేదని.. ప్రజలు, అనుచరులు, కార్యకర్తల ఏం కోరుకుంటున్నారో ఆ మేరకే నిర్ణయం తీసుకున్నానన్నారు.

తుమ్మల కూడా అనుచరుల అభీష్టం మేరకే నిర్ణయం తీసుకుంటానని చెప్పారన్నారు. రేవంత్రెడ్డి కూడా వచ్చి పార్టీలోకి ఆహ్వానించారని చెప్పారు. ఈ విషయంపై ప్రజలతో చర్చిస్తున్నానని తుమ్మల చెప్పారన్నారు. నిర్ణయం తీసుకునేందుకు కొంత సమయం కావాలని తుమ్మల అడుగుతున్నారని చెప్పారు పొంగులేటి. కానీ, తప్పకుండా మంచి నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నానన్నారు. పొంగులేటి తన చిరకాల మిత్రుడన్న తుమ్మల... తనను పార్టీలోకి ఆహ్వానించేందుకు వచ్చినందుకు ఆయనకు ధన్యావాదాలు తెలిపారు. రాజకీయ జీవితాన్ని తన స్వార్థం కోసం కాకుండా... ప్రజాశ్రేయస్సు కోసమే ఉపయోగిస్తున్నానని చెప్పారు తుమ్మల. ఏ పార్టీలో ఉన్నా.. ఖమ్మం జిల్లా అభివృద్ధికి కృషిచేశానన్నారు ఆయన. అంతేకాదు ఏ పార్టీ ఉంటే ఆ పార్టీ కోసం కష్టపడి పనిచేశానని చెప్పారు. కానీ, ఈరోజు.. తన రాజకీయ లక్ష్యమైన సీతారామ ప్రాజెక్టు.. గోదావరి జలాల విడుదల తన కళ్లతో చూడాలన్నదే తన ఆశయమన్నారు. అధికారంగా ఆ నీళ్లు వదిలి ఖమ్మం జిల్లా ప్రజలకు ధన్యవాదాలు తెలిపాలని లక్ష్యంగా పెట్టుకున్నానని చెప్పారు. ఆ తర్వాత రాజకీయాలు విరమించాలనేది తన కోరిక అన్నారు తుమ్మల. ఆ ఆశయం కోసమే తాను ఈ ఎన్నికల బరిలో నిలబడుతున్నానని చెప్పారు. అనుచరుల అభిప్రాయం మేరకే తన నిర్ణయాలు ఉంటాయని స్పష్టం చేశారు తుమ్మల.

## అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి చేయూత.

### – పేద కుటుంబాన్ని అందరూ ఆదుకోండి

**నంద్యాల** నంద్యాల పట్టణం పఠాన్ పేటలో ఓ పేద కుటుంభం షార్ట్ సర్క్యూట్ వల్ల సర్వం కోల్పోయారు. గత నెలలో జరిగిన సంఘటనలో ఇంటిలోని సామాన్లు అంతా కాలి పోయాయి. కట్టుబట్టలతో రోడ్డున పడ్డారు. కాయ కష్టం చేసుకునే వారిపై అగ్నిదేవుడు కోపానికి బలయ్యారు. విషయం తెలుసుకున్న ఏఐఎం ఐ ఎం పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు అక్బర్ హుస్సేన్ చలించిపోయారు. చిరు వ్యాపారం చేసుకొని జీవనం సాగించే ఆయన తన వంతు సహాయం చేయాలని అనుకున్నారు.

మొదట అగ్నిప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. మంటలు చలరేగడంతో పూర్తిగా సామాన్లు కాలిపోయాయి. తన వంతు సహాయంగా కుటుంభానికి అవసరమైన సామాగ్రిని ఆ కుటుంభానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాయ కష్టం చేసుకుని జీవనం సాగిస్తున్న ఆ కుటుంభం షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగిన ప్రమాదంలో సర్వం కోల్పోవడం బాధాకరం అన్నారు. పేద కుటుంభం కావడంతో మానవతా దృక్పథంతో నాకు చేతనైన సహాయం చేసి అదుకున్నానని పేర్కొన్నారు. పట్టణంలో ఎందరో వున్నవారు వున్నారు. సహాయం చేయదలచే వారు సహాయం చేసి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఆయన వెంట న్యామత్ సమీర్ బాషా, ఖాజా మొహిద్దీన్ సాయబ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో బిజెపి ఎక్కడా లేదు

## బీఆర్ఎస్ గెలుపు కాయం

### ముఖ్యమంత్రి అభ్యర్థి కెసిఆర్

### జగిత్యాలకు జీవన్ రెడ్డి చేసిందేమీ లేదు

### జగిత్యాల కార్యకర్తల సమావేశంలో కల్వకుంట్ల కవిత




హైదరాబాద్( ప్రశ్న న్యూస్) తెలంగాణ వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ఎక్కడ లేదని, మూడోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయం అని బి.ఆర్.ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. శుక్రవారం నాడు హైదరాబాద్ లోని తన నివాసంలో జరిగిన జగిత్యాల కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. రాబోయే రోజుల్లో కాబోయే ఎమ్మెల్యే సంజయ్ అన్న నినాదాలు స్ఫూర్తితో పని చేయాలని కోరారు. జగిత్యాల అడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగరడం గత ఎన్నికల్లో చాలా సంతోషం అనిపించింది అని తెలిపారు. కరోనా సమయంలో విశేష సేవలో అందించిన ఎమ్మెల్యే సంజయ్ నీ అభినందించారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తప్పకుండా మరోసారి అద్భుతమైన మెజార్టీ తో గెలుస్తారని అన్నారు. ఎమ్మెల్సీ రమణ సమన్వయంతో మనం అద్భుతమైన మెజార్టీ తో గెలవబోతున్నామని తెలిపారు. పార్టీ నుంచి వెళ్ళిపోయిన వాళ్ల గురించి ఆలోచించవద్దు స్పష్టం చేశారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడా లేదని తేల్చి చెప్పారు. ముఖ్యంగా జగిత్యాల నియోజకవర్గం లో కేవలం కాంగ్రెస్తోనే తమ పార్టీకి పోటీ అని తెలిపారు. జగిత్యాల నియోజకవర్గానికి జీవన్ రెడ్డి చేసింది ఏమీ లేదని విమర్శించారు.

## బీఆర్ఎస్ పార్టీలోకి బారీ చేరికలు



మంథని (ప్రశ్న న్యూస్ )బీఆర్ఎస్ పార్టీలోకి చేరికల పర్వం కొనసాగుతోంది. మంథని పట్టణంలోని రాజగృహాలో శనివారం రాత్రి ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన సుమారు వంద మంది నాయకులు, కార్యకర్తలు యువకులు బీఆర్ఎస్లోకి చేరగా బీఆర్ఎస్పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నట్లు వారు తెలిపారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధి, ఈ ప్రాంతంలోని పేద ప్రజలకు అండగా నిలుస్తున్న జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్కు అండగా నిలిచి ఆయన గెలుపుకోసం తమవంతు సహకారం అందిస్తామని వారు స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో మంథని గడ్డపై గులాభీజెండా ఎగురడం, మధన్నగెలుపు ఖాయమని వారు తెలిపారు. వారితోపాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అన్నమయ్యపురంలో సంకీర్తనా శ్రవణం చేసిన సిరి స్పందన



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)పద్మ శ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ శోభా రాజు సారధ్యంలో ప్రతి శనివారం జరిగే అన్నమ స్వరార్చనలో కూమారి సిరి స్పందన "గజవదనా బెదువే","అందరికీ అభయంబులు ఇచ్చు చేయి", "నారాయణతే నమో నమో", "ఎంత మాత్రమున ఎవ్వరు తలచిన", "గోవిందా గోవిందా అని కొలువరే", "జో అచ్యుతానంద జోజో ముకుందా", "భావయామి గోపాలబాలం", "అలరులు కురియగా", "తిరువీధులు మెరసి", "చక్కని తల్లికి చాంగుబళ", వంటి బహుళ ప్రాచుర్యం పొందిన సంకీర్తనలను ఆలపించారు. విరికి కీబోర్డ్ పై శాస్త్రి తబల పై అజయ్ వాయిద్య సహకారం అందించారు. కార్యక్రమానంతరం డాక్టర్ శోభా రాజు సిరి స్పందన ను సంస్థ పికనిచ్చి సత్కరించారు. చివరిగా అన్నమయ్య సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి మంగళ హారతి ఇచ్చారు. పసందైన ప్రసాద వితరణ తో కార్యక్రమం ముగిసింది.

## దీప్తి హత్య కేసు

### – ఐదుగురు అరెస్టు

**జగిత్యాల** కోరుట్ల కు చెందిన దీప్తి మర్డర్ కేసు లో ఐదుగురిని పోలీసులు అరెస్టు చేసారు. దీప్తి మృతి కేసు విచారణకు 5 బృందాలు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ భాస్కర్ వెల్లడించారు. నిందితులంతా ఆర్మూర్– బాల్కొండ రూట్ లో పట్టుబడ్డారు. చందన కు సుల్తాన్ అనే ప్రేమికుడు ఉన్నాడు. గత నెల19న వచ్చి కోరుట్ల కు వచ్చిన సుల్తాన్ ను పెళ్లి చేసుకోవాలని చందన కోరింది ప్రియుడికి ఫోన్ చేయడంతో కోరుట్లకు సుల్తాన్ వచ్చాడు.

ప్లాన్ లో భాగంగా చందన అక్కకు వోడ్కా తెప్పించింది. ఇద్దరు కలిసి తాగారు. తరువాత ఇంట్లో ఆభరణాలు తెస్తుండగా దీప్తి అరవడం తో చున్నీ తో బిగించి తర్వాత ప్లాస్టర్ వేసారు. ఇంట్లో నుంచి వెళ్లెప్పుడు దీప్తి నోటికి ప్లాస్టర్ తీసి వెళ్లింది. అప్పటికే దీప్తి మృతి చెందింది. హత్య కేసులో ఐదుగురు నిందితులు అరెస్ట్ అయ్యారు. బంగారం తో పాటు నగదు రికవరీ చేసినట్లు ఎస్పీ భాస్కర్ వెల్లడించారు

# కేసీఆర్‌పై బీఆర్ఎస్ కార్యకర్తల ధిక్కారం.?

కూడా నిర్వహించారు. తమను పట్టించుకోకుండా ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికే అగ్ర తాంబూలం ఇస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. దీనిపై నేరుగా ముఖ్యమంత్రి కలవాలని వారు ఒక నిర్ణయానికి వచ్చారు.

### మిగతా చోట్ల కూడా

కేవలం అలంపూర్, వికారాబాద్ మాత్రమే కాకుండా రాష్ట్రంలో పలు నియోజకవర్గాల్లో కెసిఆర్ ప్రకటించిన అభ్యర్థులకు వ్యతిరేకంగా సొంత పార్టీ కార్యకర్తలు నిరసనగలం వినిపిస్తున్నారు. మహబూబాద్ ఎమ్మెల్యే కు వ్యతిరేకంగా ఎమ్మెల్సీ రవీందర్రావు అనుచరులు ఇప్పటికీ సమావేశాలు నిర్వహిస్తూనే ఉన్నారు. తన అనుచరుల జోలికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇటీవల ఎమ్మెల్సీ రవీందర్రావు హెచ్చరించడం కలకలం రేపింది. ఇక జనగామ టికెట్ పల్లా రాజేశ్వర్ రెడ్డికి కేటాయిస్తారని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో అక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి వర్గం వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాజేశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేస్తున్నారు. ఇక స్టేషన్ ఘన్పూర్ స్థానాన్ని కడియం శ్రీహరికి అప్పగించడంతో అక్కడి సిట్టింగ్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు జరుగుతున్నాయి. ఇటీవల ఆయనతో మాట్లాడేందుకు వెళ్లిన పల్లా రాజేశ్వర్ రెడ్డికీ నిరసన ఎదురైంది. కేవలం వీరు మాత్రమే కాకుండా సీఎం సొంత నియోజకవర్గం గజ్వేల్ లోనూ బీసీల నుంచి భారత రాష్ట్ర సమితికి వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. అయితే ఇది చినికి చినికి గాలి వానలాగా కాకముందే కేసీఆర్ నష్ట నివారణ చర్యలు తీసుకునేందుకు రంగం సిద్ధం చేస్తున్నారని భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు అంటున్నారు. ఈ ప్రకారం చూసుకుంటే సిట్టింగ్ ఎమ్మెల్యేలను ఒకవేళ మార్చితే తదుపరి పరిస్థితులు ఎలా ఉంటాయి అనేదానిపై కూడా ముఖ్యమంత్రి చర్చిస్తున్నట్టు ప్రచారం జరుగుతున్నది.

## వన్ నేషన్ - వన్ ఎలక్షన్‌పై

# కమిటీ ఏర్పాటు

ఈఎం సుదర్శన్ నాచియప్పన్ నేతృత్వంలోని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ కూడ ఏక కాలంలో ఎన్నికలకు సిఫారసు చేసిన విషయం తెలిసిందే. 2018లో లా కమిషన్ తన ముసాయిదా నివేదికలో క్యాలెండర్ సంవత్సరంలో అన్ని ఎన్నికలు కలిసి నిర్వహించాలని సిఫారసు చేసింది.కాంగ్రెస్ సహా పలు విపక్ష పార్టీలు ఒకేసారి దేశంలో ఎన్నికల నిర్వహణకు అనుకూలంగా లేవు. ఇది అసాధ్యమైన ఆలోచనగా కాంగ్రెస్ పార్టీ అభిప్రాయపడింది. ఇకపోతే కేంద్రం ఈ నెల 18 నుంచి 22 వరకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించనుంది. ప్రత్యక సమావేశాల్లో జమిలి ఎన్నికలకు సంబంధించిన బిల్లును కేంద్రం ప్రవేశపెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో విపక్షాలు బిల్లుపై ఆందోళన వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే.

# టీడీపీ మేనిఫెస్టోతో ప్రజలకు భరోసా

సమావేశం నిర్వహించారు. టీడీపీ చేపట్టిన 'బాదుడే బాదుడు' కార్యక్రమంతోనే వైసీపీ పతనం ఆరంభమైందని చంద్రబాబు స్పష్టం చేశారు. ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంతో టీడీపీ బలంగా పుంజుకొందని చెప్పారు. భవిష్యత్తుకు భరోసా అనే కార్యక్రమంతో జనానికి మంచి భరోసా ఇస్తున్నామని తెలిపారు. దీంతో జనంలో టీడీపీకి మంచి క్రేజ్ వచ్చిందని చంద్రబాబు చెప్పారు. రాజకీయాల్లో 45 సంవత్సరాలు నుంచి ఉంటున్నానని, ఇంత అరాచకమైన పాలన ఎప్పుడూ చూడలేదని చంద్రబాబు మండిపడ్డారు. రాష్ట్రంలో విధ్వంసాలు సృష్టిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

అధిక ధరలతో ప్రజలు అల్లాడి పోతుంటే సైకో ముఖ్యమంత్రి అసలు పట్టించుకోవడం లేదని వ్యాఖ్యానించారు. రహదారులు లేక రోడ్డు ప్రమాదాల్లో ఎంతో మంది చనిపోతుంటుంటే సైకో ముఖ్యమంత్రి వాటిని చూసి పైశాసిక ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు. ఇటువంటి ముఖ్యమంత్రిని మళ్లీ చూడలేమని ఎద్దేవా చేశారు. గత శాసన మండలి ఎన్నికల నాటి నుంచి నేటి సర్పంచి ఎన్నికల దాకా టీడీపీ అభ్యర్థులే విజయకేతనం ఎగురవేస్తున్నారంటే భవిష్యత్తులో టీడీపీ ఏ రేంజ్‌లో ఉంటుందో అర్థం చేసుకోవచ్చని చంద్రబాబు తెలిపారు.తనకు ఐటీ నోటీసులు ఇచ్చారంటూ వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలపై చంద్రబాబు పరోక్షంగా స్పందించారు. ముప్పై ఏళు ్లగా తనపై ఆధారాలు లేని ఆరోపణలు చేస్తూ రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పుడు కూడా తనపై అదే చేస్తున్నారని అన్నారు.

ఏపీలో ఎన్నికల సమయం దగ్గరపడుతుండడంతో టీడీపీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయడంపై ఆ పార్టీ అధినాయకత్వం దృష్టి పెట్టింది. ప్రధానంగా అసెంబ్లీ నియోజకవర్గాల్లో టీడీపీ నేతల మధ్య విభేదాలను తొలగించడానికి పార్టీ అధినేత చంద్రబాబు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. నేతలు కలసికట్టుగా ఉంటేనే వైసీపీని ఎదుర్కోగలమని ఆయన భావిస్తున్నారు. ఈ క్రమంలో, కాకినాడలో నేడు టీడీపీ జోన్-2 సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి చంద్రబాబు హాజరయ్యారు. బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ 45 రోజుల కార్యక్రమంపై చంద్రబాబు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి ఎంత బలంగా తీసుకెళితే అంతగా ఫలితాలు వస్తాయని స్పష్టం చేశారు. నేతల నుంచి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలను భాగస్వామ్యం చేయడంపై దృష్టి సారించాలని సూచించారు.

# ఎంట్రీకు ముందే పంచాయితీ

రాజకీయం మొదలైంది. షర్మిల నిర్ణయం కీలకం కానుంది.

### సోనియాతో భేటీలో క్లారిటీ

వైఎస్ షర్మిల కాంగ్రెస్ లో చేరిక నిర్ణయం నాటి నుంచి టీపీసీసీ చీఫ్ రేవంత్ వ్యతిరేకిస్తున్నారు. పార్టీలో చేరినా షర్మిల సేవలను ఏపీకి పరిమితం చేయాలని కోరుతున్నారు. కానీ, హైకమాండ్ షర్మిలను పార్టీలో చేర్చుకోవాటినికి నిర్ణయించింది.

షర్మిల ఢిల్లీలో సోనియా, రాహుల్ తో భేటీ అయ్యారు. ఆ సమయంలో వైఎస్ గురించి తమ మనసులో ఉన్న అభిమానాన్ని సోనియా, రాహుల్ చాటుకున్నారని షర్మిల చెబుతున్నారు. వైఎస్సార్ పేరు సీబీఐ ఎఫ్ఐఆర్ లో చేర్చటం వెనుక సమాచారం లోపం ఉందని, వాళ్లు రియలైజ్ అయ్యారని షర్మిల చెప్పుకొచ్చారు. పార్టీలో ప్రాధాన్యతతో పాటుగా, పార్టీ నుంచి పోటీ పట్ల సానుకూలంగా స్పందించారని సమాచారం. దీంతో, షర్మిల లోక్ సభకు పోటీ చేస్తారనే వాదన ఉన్నా పాలేరు నుంచి పోటీకి సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది.

### తుమ్మల ఇంటికి పొంగులేటి

సరిగ్గా ఇదే సమయంలో ఖమ్మం జిల్లా రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. నిన్న మొన్నటి వరకూ ఉప్పు - నిప్పులా ఉన్న మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఒక్కటయ్యారు.తుమ్మల నివాసానికి పొంగులేటి వెళ్లారు.

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బీఆర్ఎస్ పార్టీని వీడటం దాదాపు ఖరారైనట్టుగానే కనిపిస్తోంది. ఇక హస్తం పార్టీలో చేరేందుకు ముహూర్తం నిర్ణయించుకోవడమే తరువాయి అన్నట్టుగా పరిస్థితి కనిపిస్తోంది. ఖమ్మంలోనికి తుమ్మల నివాసానికి వచ్చిన పొంగులేటి - కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ఆయనను ఆహ్వానించారు. ఆయన రాక కోసం తాము ఎదురుచూస్తున్నామని తెలిపారు. రెండు రోజుల క్రితం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కూడా హైదరాబాద్‌లో తుమ్మలతో భేటీ అయ్యారు. పార్టీలోకి రావాలని తుమ్మలను రేవంత్ ఆహ్వానించారు.

### పాలేరు దక్కేదెవరికి

ఇప్పటికే తుమ్మల కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారనే ప్రచారం జోరుగానే జరుగుతోంది. పాలేరు నుంచే పోటీకి తుమ్మల పట్టబడుతున్నట్లు తెలుస్తోంది. అటు షర్మిలకు పార్టీ హైకమాండ్ హామీ ఇచ్చినట్లు ప్రచారం సాగుతోంది. షర్మిల తాను కోరుకుంటున్నట్లుగా పాలేరు నుంచి బరిలోకి దిగటానికి కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ రాయబారం చేసినట్లు సమాచారం. దీంతో, రేవంత్ తాజాగా బెంగళూరులో డీకే శివకుమార్ తో భేటీ అయ్యారు. తుమ్మల పార్టీలో చేరిక, పాలేరు సీటు కేటాయింపు వంటి వాటితో పాటుగా పార్టీలో కొత్త నేతల చేరికలపైనా చర్చించారు. ఇటు షర్మిల పాలేరు పైన పోటీ విషయంతో త్వరలోనే నిర్ణయం ప్రకటిస్తానని వెల్లడించారు. దీంతో, ఇప్పుడు పాలేరు నుంచి షర్మిల, తుమ్మలలో ఎవరికి సీటు దక్కుతుంది దక్కని వారు ఏం చేస్తారనేది ఇప్పుడు ఆసక్తి కరంగా మారుతోంది.

# తిరగబడ్డ మరో ఎమ్మెల్యే

దారుణమన్నారు. దళితులపై కేసులు పెట్టడం అంటే సీఎం కేసీఆర్ నిర్ణయాలకు వెన్నుపోటు పొడవడమే అన్నారు. ఎస్సీలపై పెట్టిన కేసులకు బీఆర్ఎస్ పార్టీ తరపున శిరస్సు వంచి క్షమాపణలు కోరుతున్నానని ఎమ్మెల్యే అన్నారు. బీబీనగర్‌లో పల్లా రాజేశ్వర్‌రెడ్డి 284 మంది అభాగ్యుల పొట్ట కొట్టి భూకబ్జా చేశారని ఆరోపించారు. పల్లా అవినీతిని ఆధారాలతో సహా నిరూపిస్తానని ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి వెల్లడించారు. సమైక్య రాష్ట్రంలో తీవ్రంగా నష్టపోయి పోరాటంతో తెలంగాణ సాధించుకున్నామని ముత్తిరెడ్డి అన్నారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణాలో దళితులపై దాడులు జరుగుతున్నాయని, తప్పనిసరి పరిస్థితుల్లో నిరసన తెలపాల్సి వస్తుందన్నారు. అన్నారు. దళితులు పిడికిలి బిగించాలని, దాడులపై పోరాడాలన్నారు. మరో సారి దళితులపై అక్రమ కేసులు పెడితే సహించేది లేదని, క్షమించేది లేదన్నారు. ఇరువురు నేతల మధ్య సయోధ్య కుదర్చడానికి అధిష్టానం యత్నించినా ఫలితం లేకపోయింది. ఇద్దరి నేతల తీరు పార్టీకి తలనొప్పిగా మారిందని ఆ పార్టీ నేతలు అంటున్నారు.

### వివాదానికి కారణమైన రాఖీ స్వీట్లు

ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి వర్గీయుల మధ్య సోషల్ మీడియాలో వార్ నడుస్తోంది. ఒకరిపై ఒకరు మాటల దాడి, విమర్శలు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ముత్తిరెడ్డి అనుచరుడు తిప్పారపు విజయ్‌పై పల్లా అనుచరుడు కేశిరెడ్డి రాకేశ్ రెడ్డి గురువారం రాత్రి జనగామ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రాఖీ పండుగ రోజు పల్లా పరువుకు భంగం కలిగించేలా విజయ్ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారని ఆయన ఆరోపించారు. స్థానిక పోలీసులు విజయ్‌ని శుక్రవారం మధ్యాహ్నం స్టేషన్ కు పిలిపించి విచారణ చేశారు. వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించేలా పోస్టులు పెట్టవద్దని హెచ్చరించి పంపించారు. రాఖీ పండుగ సందర్భంగా నియోజకవర్గంలోని పలువురు ప్రజాప్రతినిధులు హైదరాబాద్‌లోని పల్లా రాజేశ్వర్ రెడ్డి ఇంటికి వెళ్లి రాఖీ కట్టారు. అక్కడ పల్లా పేరుతో ఉన్న స్వీట్ బాక్సులను పలువురు లీడర్లకు పంచారని ముత్తిరెడ్డి వర్గీయులు ఆరోపిస్తున్నారు. ఇన్నాళ్లు జనగామ మహిళలు పల్లాకు గుర్తురాలేదా? పట్టభద్రుల ఓట్లతో గెలిచిన పల్లా ఏనాడూ జనగామకు రాలేదని ఆరోపించారు. సొంత అక్క భూమిని కబ్జాచేసిన ఆయనకు ఇప్పుడు ఆడబిడ్డలు గుర్తొచ్చారా? అంటూ తిప్పారపు విజయ్ పోస్టులు పెట్టాడు. ఈ నేపథ్యంలో అతనిపో పల్లా వర్గం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విజయ్ స్పందించారు. తనపై పల్లా అనుచరులు కేసు పెట్టడం దళితులపై దాడి అన్నారు. దళితుడిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి మనోవేదనకు గురిచేయించినందుకు పల్లాపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తనకు పల్లా వర్గం నుంచి ప్రాణ భయం ఉందని, టికెట్ రాక ముందే బెదిరింపులు ఉంటే తరువాత పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. మరోవైపు బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేశ్ రెడ్డి పలుమార్లు ఫోన్ చేసి తనను బెదిరిస్తున్నారని విజయ్ ఆరోపించారు. తనకు రక్షణ కల్పించాలని ఆయన కోరారు.

# గవర్నర్ వస్తేనే రోడ్ల మరమ్మతులా.?

ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. గన్నవరం నుంచి రోడ్డు మార్గంలో విజయవాడ కనకదుర్గమ్మ ఆలయానికి వెళ్లారు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్. ఇంద్రకీలాద్రికి చేరుకున్న గవర్నర్‌కు దుర్గామల్లేశ్వరస్వామి ఆలయ ఈవో అధికారులు, వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. తమిళిసై అమ్మవారిని దర్శించుకున్నారు. ఆ తర్వాత ఆమెకు వేదపండితులు ఆశీర్వచనం అందించారు. చంద్రయాన్ 3 విజయవంతమైనందుకు సంతోషంగా ఉందన్నారు తమిళిసై. ఆదిత్య-వన్ కూడా దిగ్విజయంగా లక్ష్యాలను పూర్తిచేయాలని ఆశించారు. ఇస్రో శాస్త్రవేత్తల శ్రమ ఫలించాలని దుర్గమ్మను వేడుకున్నట్టు చెప్పారు తెలంగాణ గవర్నర్ తమిళిసై. ఇక్కడి వరకు బాగానే ఉన్నా గన్నవరం నుంచి రోడ్డు మార్గంలో విజయవాడ కనకదుర్గమ్మకు గవర్నర్ వెళ్తారన్న షెడ్యూల్ రాగానే అక్కడి అధికారులు అప్రమత్తమయ్యారు. గవర్నర్ వెళ్లే మార్గంలో రోడ్ల మరమ్మతులు చేపట్టారు. ఉన్నట్టుండి అధికారయంత్రాంగం మొత్తం కదిలి రోడ్లపై గుంతలు పూడ్చడం మంగళగిరిలో రాజకీయ దుమారం రేపింది.తమిళసై రానున్నారన్న సమాచారంతో రాత్రికి రాత్రే ఆమె ప్రయాణించే రహదారుల్లో గుంతలను పూడ్చేరాని స్థానిక ప్రజలు చెప్తున్నారు. రాత్రి కంకరతో గుంతలు పూడ్చారని మంగళగిరి మండలం కురగల్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. కురగల్లు వైపుగా తెలంగాణ గవర్నర్ వస్తుందన్న విషయం తెలుసుకున్న స్థానిక యువకులు తమ ప్రాంతంలోని రహదారుల దుస్థితిని తెలియజేస్తూ గ్రామంలో ఫ్లెక్సీలు కూడా ఏర్పాటు చేశారు. గవర్నర్ వస్తేనే గుంతలు పూడుస్తారా అంటూ ఫ్లెక్సీల్లో ప్రశ్నించారు. కురగల్లు గ్రామంలో అధికారుల పనితీరుకు నిరసనగా ఫ్లెక్సీలు కట్టడంతో పోలీసులు అలర్ట్ అయ్యారు. గవర్నర్ పర్యటన సందర్భంగా అనుకోని సంఘటనలు జరగొచ్చని, గవర్నర్ కాన్వాయ్ అడ్డుకోవచ్చే కారణంగా ఫ్లెక్సీలు కట్టిన కురగల్లు గ్రామ యువకులను ముందస్తుగా అరెస్ట్ చేశారు. అయితే, యువకుల అరెస్టుతో గ్రామంలో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

# తుమ్మల ఇంటికి పొంగులేటి

మీడియాతో మాట్లాడిన పొంగులేటి తుమ్మలకు అపార రాజకీయ అనుభవం ఉందని అన్నారు. ఆయన ఏ పార్టీలో ఉన్న చిత్తశుద్ధితో పని చేస్తారని కొనియాడారు. తుమ్మలను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. వినాశకాలే విపరీతబుద్ధి అన్నట్లు బీఆర్ఎస్ తీరు ఉందని పొంగులేటి మండిపడ్డారు. అనేక అవమానాలకు గురిచేసి తుమ్మలను బయటకు పంపేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు. ముందు తనను సాగనంపారని ఇప్పుడు తుమ్మలను బయటకు పంపేందుకే అవమానిస్తున్నారని మండిపడ్డారు.

గతంలో సీఎం కేసీఆర్ అపాయింట్‌మెంట్ దొరక్క చాలా ఇబ్బందులు పడ్డామని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ పొమ్మనలేక పొగ పెడుతుందని తుమ్మల కోసం కాంగ్రెస్ శ్రేణులు ఎదురు చూస్తున్నాయన్నారు. జిల్లాలో పదికి పది స్థానాలు గెలుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఆ తర్వాత మీడియాతో మాట్లాడిన తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి తన చిరకాల మిత్రుడని అన్నారు. జిల్లాను అభివృద్ధి చేసే అవకాశం దేవుడు తనకు ఇచ్చాడని చెప్పారు. ప్రజలు, తన అభిమానులతో చర్చించిన తర్వాతే నిర్ణయం తీసుకుంటానని తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. అయితే వీరిద్దరి భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది. నాలుగేళ్లు బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నా పొంగులేటి, తుమ్మల ఏనాడు మాట్లాడుకోలేదు. అలాంటి ఇప్పుడు ఇద్దరు నేతలు పరస్పరం మాట్లాడుకొని కొనియాడుకోవటం ఖమ్మం రాజకీయాల్లో హాట్ టాఫిక్‌గా మారింది. ఇక పాలేరు బీఆర్ఎస్ సీటు ఆశించిన తుమ్మల నాగేశ్వరరావుకు భంగపాటు ఎదురైంది. ఇటీవల సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ అభ్యర్థుల ఫస్ట్ లిస్ట్ విడుదల చేయగా సిట్టింగ్ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డికి మరోసారి టికెట్ ఇచ్చారు. దీంతో తుమ్మల నాగేశ్వరరావు అసంతృప్తికి లోనయ్యారు. పార్టీ వీడుతున్నట్లు ప్రచారం జరిగింది. తన అభిమానులతో మాట్లాడిన ఆయన తాను కచ్చితంగా పోటీలో ఉంటానన్నారు. ఈ నేపథ్యంలో పార్టీ మారి కాంగ్రెస్‌లో చేరుతున్నారనే ప్రచారం కూడా జరిగింది. ఈ నేపథ్యంలో తాజాగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మలతో భేటీ కావటం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఆయన పార్టీ మార్పు దాదాపుగా ఖాయమైనట్లు తెలుస్తోంది.

# వైఎస్‌కు జగన్, షర్మిల నివాళి

రాజకీయాలపైన ప్రకటన చేస్తారని భావించినా ఇది సరైన సమయం కాదని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి జగన్ తన తండ్రికి ఘన నివాళి అర్పించారు. వైఎస్సార్ సమాధి వద్ద ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. తన తండ్రిని స్మరిస్తూ సీఎం జగన్ ట్వీట్ చేసారు. "నాన్నా... మీరు లేని లోటు ఎన్నటికీ తీర్చలేనిది.

భౌతికంగా మా మధ్య లేకపోయినా ప్రజల గుండెల్లో చిరకాలం జీవించే లీడర్ మీరు. మీ పట్ల ప్రజలకున్న ప్రేమాభిమానాలు నాకు కొండంత అండగా నిలిచాయి. మీ ఆశయాలే సంక్షేమం, సమగ్రాభివృద్ధి లక్ష్యాల సాధనలో నన్ను చేయిపట్టి నడిపిస్తున్నాయి. వర్ధంతి సందర్భంగా మీకు ఘనంగా నా నివాళులు నాన్నా" అంటూ నివాళి అర్పించారు.అంతకు ముందు ఇడుపులపాయ వైఎస్ ఆర్ ఘాట్ వద్ద నివాళులు మాజీ రాజ్యసభ సభ్యుడు కెవిపి రామచంద్ర రావు సతీమణి సునీత నివాళి అర్పించారు. ముఖ్యమంత్రి జగన్ ఈ సాయంత్రం ప్రత్యేక విమానంలో సతీమణి భారతితో కలిసి లండన్ పర్యటనకు వెళ్లనున్నారు. తమ ఇద్దరు కుమార్తెలు లండన్ లో ఉండటంతో వారి వద్దకు వెళ్తున్నారు. ఈ నెల 11వ తేదీ రాత్రి తిరిగి తాడేపల్లికి చేరుకోన్నారు. ఎన్నికల సమయం కావటంతో, కుటుంబంతో పాటుగా లండన్ పర్యటనకు ముందుగానే వెళ్లాలని నిర్ణయించారు. ఇవ్వాల్టి వరకు తెలుగు ప్రజల గుండెల్లో వైఎస్సార్ బ్రతికే ఉన్నారని షర్మిల పేర్కొన్నారు. అటు, షర్మిల రాజకీయంగా కీలక అడుగులు వేస్తున్నారు. కాంగ్రెస్ లో తన పార్టీ విలీనానికి చర్చలు పూర్తి చేసారు. రాహుల్ గాంధీ సమక్షంలో తన పార్టీని షర్మిల విలీనం చేస్తారని సమాచారం. అయితే, తెలంగాణ రాజకీయాలకే పరిమితం కావాలని షర్మిల నిర్ణయించారు. సోనియా నుంచి షర్మిల రాజకీయ భవిష్యత్ కు హామీ దక్కిందని సమాచారం. దీంతో, త్వరలోనే వైఎస్సార్టీపీని కాంగ్రెస్ తో విలీనం చేయటంతో పాటుగా వచ్చే ఎన్నికల్లో షర్మిల కాంగ్రెస్ నుంచి తెలంగాణలోనే పోటీ చేయనున్నట్లు పార్టీ నేతలు చెబుతున్నారు.

# నిర్దేశిత కక్ష్యలోకి ఆదిత్య ఎల్1

మొదటి రెండు దశలు సజావుగా పూర్తయ్యాయి. తర్వాత మరో ఐదు నిమిషాలకు మూడు, నాలుగు దశలను పూర్తి చేసుకుంది. అంచనాల ప్రకారమే ప్రస్తుతం రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ప్రయాణం మొదలైన 1.03 నిమిషాల తర్వాత పీఎస్ఎల్వీ సీ57 రాకెట్ నుంచి ఆదిత్య ఎల్1 విడిపోయి నిర్దేశిత కక్ష్యలోకి చేరింది. ఆదిత్య ఎల్1 ప్రయోగం విజయవంతమైనట్లు ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ వెల్లడించారు. ఆదిత్య ఎల్1ను నిర్దేశిత కక్ష్యలోకి విజయవంతంగా ప్రవేశపెట్టినట్లు ఆయన పేర్కొన్నారు. రాకెట్ నుంచి ఆదిత్య ఎల్1 విడిపోయినట్లు తెలిపిన ఆయన ఈ ప్రయోగం విజయవంతమవడానికి సహకరించిన శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు.ప్రయాణం మొదలైన తర్వాత ఉపగ్రహం భూ దిగువ కక్ష్యలోకి చేరింది. ఆ తర్వాత దాన్ని దీర్ఘవృత్తాకార కక్ష్యలోకి ప్రవేశపెట్టనున్నారు. ఇందుకు ఆదిత్య-ఎల్1లోని రాకెట్లను ఉపయోగిస్తారు. ఆ తర్వాత ఎల్1 బిందువు వైపు ఆదిత్యను నడిపిస్తారు. ఈ క్రమంలో అది భూ గురుత్వాకర్షణ ప్రభావిత ప్రాంతం (ఎస్‌వోఐ)ను దాటి వెళుతుంది. అనంతరం క్రూయిజ్ దశ ప్రారంభమవుతుంది. ఇలా 125 రోజుల సుదీర్ఘ ప్రయాణం తర్వాత ఉపగ్రహం ఎల్1 బిందువును చేరుకుంటుంది. చంద్రుడిపై చంద్రయాన్-3ని ల్యాండ్ చేసినట్లుగా ఆదిత్య-%బా%1 ని కూడా సూర్యుడిపై ల్యాండ్ చేయడం కుదరదు. గ్రహాల మాదిరిగా సూర్యుడి ఉపరితలం ఘన స్థితిలో ఉండదు. అదో వాయుగోళం. సూర్యుడి బయటి పొర కరోనాలోకి రాకెట్ ప్రవేశిస్తే సూర్యుడిపై దిగినట్లుగానే పరిగణిస్తారు. ప్రస్తుతంనాసా కు చెందిన ప్రోబ్ కరోనాలోనికి ప్రవేశించి పరిశోధనలు చేస్తోంది. మొత్తం 190 కిలోలున్న ఆదిత్య ఎల్1 వీఎల్‌సీ ఐదేళ్ల పాటు సేవలు అందిస్తుంది. ఇంధన వినియోగ తీరునుబట్టి అది మరింత ఎక్కువకాలం పనిచేసే అవకాశం కూడా ఉంది. సంపూర్ణ సూర్యగ్రహణం సమయంలోనే సూర్యుడి చుట్టూ ఉండే వాతావరణం (కరోనా) కనిపిస్తుంది. ఇలాంటి గ్రహణాన్ని వీఈఎల్‌సీ కృత్రిమంగా సృష్టిస్తుంది. సౌరగోళం నుంచి వచ్చే కాంతిని పూర్తిగా మూసేసి సూర్యుడి చుట్టూ మసకమసకగా ఉండే కరోనాను నిశితంగా గమనిస్తుంది.వీఈఎల్‌సీ డేటా ఆధారంగా సూర్యుడిలో కరోనల్ మాస్ ఎజెక్షన్‌ను ఆటోమేటిక్‌గా గుర్తించేందుకు ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేశారు. దీని ద్వారా 24 గంటల్లో సీఎంఈ వివరాలు అందుబాటులోకి వస్తాయి. ఆ సీఎంఈ భూమి దిశగా వస్తోందా? శక్తమంతంగా ఉందా? అనేది తెలుసుకోవచ్చు. వీఈఎల్‌సీని 40 భిన్న దర్పణాలతో రూపొందించారు. సూర్యుడి కరోనాకు సంబంధించి అంతరిక్షంలోని ఇతర వ్యోమనౌక కంటే మెరుగైన ఫోటోలను ఇది అందిస్తుంది. అత్యంత కచ్చితత్వంతో పాలిష్ చేసిన ప్రాథమిక దర్పణమే ఇందుకు కారణం. ఇది వీఈఎల్‌సీ లోపల కాంతి వికిరణాన్ని తగ్గిస్తుంది. హైడ్రోజన్, హీలియంతో కూడిన సూర్యుడు భూమిపై జీవులకు మూలాధారం. సూర్యుడి గురుత్వాకర్షణ శక్తి.. సౌర కుటుంబంలోని గ్రహాలన్నింటినీ ప్రభావితం చేస్తుంది. సూర్యుడి నుంచి విడుదలయ్యే రేడియోధార్మికత, వేడి, ఉష్ణ రేణువుల ప్రభావం భూమిపై ఉంటుంది. భానుడి నుంచి నిరంతరం ప్రవహించే రేణువులను సౌరగాలిగా పేర్కొంటారు. అందులో శక్తిమంతమైన ప్రొటాన్లు ఉంటాయి. సౌర కుటుంబం మొత్తం ఈ గాలితోపాటు సూర్యుడి అయస్కాంత క్షేత్రం ఆవరించి ఉంటుంది. అయస్కాంత క్షేత్రాల్లో మార్పుల కారణంగా సౌర తుపాన్లు చెలరేగుతాయి. వీటి వల్ల సూర్యుడి నుంచి సోలార్ ఫ్లేర్స్, ప్లాస్మా, ఆవేశిత రేణువులు అంతరిక్షంలోకి దూసుకొస్తుంటాయి. ఇలాంటి పరిణామాల్లో ప్రధానమైనది కరోనల్ మాస్ ఎజెక్షన్ (సీఎంఈ). దీన్ని సౌర తుఫానుగా కూడా పేర్కొంటారు. దీనివల్ల కోట్ల టన్నుల మేర సౌర పదార్థాలు సెకనుకు 3వేల కిలోమీటర్ల వేగంతో దూసుకొస్తుంటాయి. వీటిలో కొన్ని భూమి దిశగా రావొచ్చు. ఈ నేపథ్యంలో ఆదిత్య ఎల్1 అందజేసే డేటా ఈ ముప్పును ముందుగానే పసిగట్టి ప్రమాదం నుంచి తప్పించుకోడానికి అవకాశం ఉంటుందని భావిస్తున్నారు.

# తిరగబడ్డ మరో ఎమ్మెల్యే

వరద మాత్రమే రాగా ఆ తరువాత ఏటేటా పెరుగుతూ వచ్చింది. కానీ, ఈ సీజన్ (2023-24)లో మాత్రం ఇప్పటిదాకా 101.77 టీఎంసీల వరద మాత్రమే వచ్చింది. రానున్న రోజుల్లోనూ ఇక వరద వచ్చే అవకాశాల్లేవనే సంకేతాలున్నాయి. ఇవి బేసిన్‌లో సాగునీటిపై తీవ్రమైన ప్రభావం చూపుతున్నాయి. ఇప్పటికే శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల పరిధిలో పంటలు సాగవుతున్న పరిస్థితులు కానరావడం లేదు. ఓవైపు గోదావరి బేసిన్‌లో భారీ వరదలతో ఆ బేసిన్ లోని ప్రాజెక్టులన్నీ దాదాపుగా నిండి సాగు జోరుమీదుండగా, కృష్ణా బేసిన్‌లో మాత్రం గడ్డుకాలం నడుస్తోంది. కృష్ణా బేసిన్‌లో అతిపెద్ద ప్రాజెక్టులు తెలుగు రాష్ట్రాల్లోనే ఉన్నాయి. ఎగువన ఉన్న ఆల్మట్టి, నారాయణపూర్ పూర్తిగా నిండి, తుంగభద్ర కూడా దాదాపు నిండినప్పటికీ కీలకమైన శ్రీశైలం, నాగార్జునసాగర్‌ల పరిస్థితి ఏ మాత్రం ఆశాజనకంగా లేదు.

### ఆరు లక్షల ఎకరాల ఆయకట్టు

నాగార్జునసాగర్ పరిధిలో 6లక్షల ఎకరాల ఆయకట్టు తెలంగాణలో ఉంది. ఇదే కాకుండా ఎస్-ఎల్‌బీసీ కింద 2.66 లక్షల ఎకరాలు, శ్రీశైలం నుంచి కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కింద 3.69 లక్షల ఎకరాల ఆయకట్టు రెండు కీలక ప్రాజెక్టుల కింద ఉంది. మొత్తంగా దాదాపు 12 లక్షల ఎకరాల ఆయకట్టులో ఈ సీజన్‌లో సాగు ప్రశ్నార్థకంగా మారింది. ఈ నేపథ్యంలో తాగునీటి అవసరాల కోసమైనా నిల్వలను కాపాడుకోవాలని అధికార యంత్రాంగం శతవిధాలా ప్రయత్నిస్తోంది. 2024 మే 31 దాకా తాగునీటి అవసరాల కోసం 26 టీఎంసీలు కావాలని తెలంగాణ అంచనా వేసింది. అందులో సాగర్ నుంచి 21 టీఎంసీలు, శ్రీశైలం నుంచి 5 టీఎంసీలు అవసరమని భావిస్తోంది. అయితే శ్రీశైలంలో తాగునీటి అవసరాల కోసం నీటి లభ్యత ఉన్నప్పటికీ నాగార్జునసాగర్‌లో మాత్రం లేదు. శ్రీశైలంలో ప్రస్తుతం కనీస నీటిమట్టానికి ఎగువన 53 టీఎంసీల దాకా నిల్వలు ఉండగా సాగర్‌లో 15 టీఎంసీల దాకా ఉన్నాయి. దాంతో శ్రీశైలంలో జలవిద్యుత్తు ఉత్పాదన చేసి నీటిని సాగర్‌కు విడుదల చేయాల్సి ఉంటుంది. కృష్ణా బేసిన్‌లో వర్షాభావం నెలకొనడానికి ఎల్‌నినో ప్రభావమే కారణమని అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే వరుసగా నాలుగేళ్లపాటు బేసిన్‌కు భారీగా వరదలు వస్తే ఐదో ఏటా దీని ప్రభావం ఉంటుందని, అందుకే గత ఏడాది భారీగా వరద వచ్చిందని అధికారులు గుర్తు చేస్తున్నారు.

### నీటి లెక్కలు ఇలా

2019-20లో 1786 టీఎంసీల వరద రాగా 2020-21లో 1785 టీఎంసీలు, 2021-22లో 1102 టీఎంసీలు, 2022-23లో 2039 టీఎంసీల వరద వచ్చింది. 15 ఏళ్లకాలంలో 2022-23లో నే అత్యధికంగా వరద వచ్చింది. దాంతో జలవిద్యుత్తునూ రికార్డు స్థాయిలో తెలంగాణ ఉత్పత్తి చేసింది. 2021-22లో 5654 మిలియన్ యూనిట్ల జలవిద్యుత్తు ఉత్పాదన జరగగా, 2022-23లో 6058 మిలియన్ యూనిట్లను ఉత్పత్తి చేశారు. కానీ, ఈ ఏడాది ఇప్పటిదాకా 585 మిలియన్ యూనిట్లను మాత్రమే ఉత్పత్తి చేసిన నేపథ్యంలో ఈ సీజన్‌లో మొత్తం 2వేల మిలియన్ యూనిట్లు కూడా దాటే అవకాశాలు లేవని తెలుస్తోంది. గత ఏడాది ఇదే సమయానికి నాగార్జునసాగర్ నుంచి నీటిని మొత్తం గేట్ల ద్వారా కిందికి వదిలారు. జల విద్యుత్ ఉత్పాదన కూడా చేశారు. ఈ ఏడాది ఆ పరిస్థితి లేదు. ఇప్పటికే నైరుతి దాదాపు ముగిసిన నేపథ్యంలో ఈ ఏడాదికి ఇంతే అని సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని నాగార్జునసాగర్ ప్రాజెక్టు అధికారులు అంటున్నారు.

## పేద ప్రజల గుండెల్లో కొలువైన

# దేవుడు రాజశేఖర్ రెడ్డి

**- కమాన్ పూర్‌లో రాజశేఖర్ రెడ్డి వర్ధంతి**

**కమాన్ పూర్** ప్రజల గుండెల్లో కొలువైన దేవుడు దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు వైనాల రాజు అన్నారు. కమాన్ పూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైనాల రాజు ఆధ్వర్యంలో దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

-ముందుగా వైఎస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగావైనాల రాజు మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఏప్రిల్ 9 2003 నాడు మహా ప్రజా ప్రస్థానం యాత్ర మొదలుపెట్టి చేవెళ్ల నుండి ఇచ్ఛాపురం వరకు పాదయాత్ర చేసి కిలోమీటర్ల దూరం మండుటెండల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిస్థితులను ప్రజలతో మమేకమై వారి వారి కష్టాలనే ప్రజా మ్యానిఫెస్టో గా పెట్టి అధికారంలోకి రాగానే మొదటి సంతకం తోటి ఉచిత విద్యుత్ ని అందించిన ఘనత ఆనాడు రాజశేఖరరెడ్డి దే అని అన్నారు.

అదేవిధంగా ప్రతి ఒక్కరికి నిలువ నీడనివ్వాలన్న ఉద్దేశంతోటి ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించిన ఘనత డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ది అదేవిధంగా పేద విద్యార్థుల కోసం ఫీజు రీయంబర్స్మెంట్ పథకం మరియు పేద ప్రజానీకం కోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ఆనాడు పేన్షన్ విధానం కేవలం 70 రూపాయలు ఉంటే వృద్ధాప్య పెన్షన్లను పెద్ద మొత్తంలో ఫలాలు అందరికీ అందే విధంగా చేసి రెండు వందల రూపాయలకు పెన్షన్ పెంచడము 500 రూపాయల అభయా హస్తం చేయడం సకాలంలో ఆరోగ్యాన్ని అందించడం కోసం 108 వాహనాలను ప్రవేశపెట్టడం ఆహార ఆరోగ్య భద్రత విషయం కచ్చి ప్రతి ఒక్క కుటుంబానికి రేషన్ కార్డులు తీసుకురావడం ఆరోగ్యశ్రీ కార్డును అందించడం జరిగిందని అన్నారు.ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేసిన ఘనుడు రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు.



## అనుష్క తాజా చిత్రం

# గ్లింప్స్ విడుదల




అనుష్క శెట్టి తాజా సినిమాకి సంబంధించిన గ్లింప్స్ రిలీజ్ అయింది. 'కథనార్: ది వైల్డ్ సోర్సెరర్' టైటిల్ తో రానున్న ఓ హారర్ సినిమాకి గ్రీన్ సిగ్నెల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇందులో జయసూర్య హీరోగా నటిస్తున్నారు. ఆయన పుట్టిన రోజు సందర్భంగా రిలీజ్ అయిన గ్లింప్స్ నెటిజనుల్ని ఆకట్టుకుంటుంది. కేరళలో జరిగిన కొన్ని వాస్తవ సంఘటనలు ఆధారంగా రోజిన్ థామస్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. రెండు భాగాలుగా తెరకెక్కుతోన్న చిత్రంలో అనుష్క అరుంధతి తరహాలో రోల్ పోషిస్తున్నట్లు సమాచారం. గ్లింప్స్ తోనే ఒణుకు పుట్టించారు. అతీంద్రీయ శక్తులు..క్షుద్ర పూజలు..బ్యాక్ గ్రౌండ్ లో ఆర్ ఆర్ గ్లింప్స్ పై క్యూరియాసిటీని తీసుకొస్తున్నాయి. విజువల్స్ ఆద్యంతం ఆకట్టుకుంటున్నాయి. ఇక ఈ చిత్రాన్ని ఏకంగా 14 భాషల్లో రిలీజ్ చేయడం విశేషం. ఆ రకంగా అనుష్క కెరీర్ లో ఇదే భారీ విడుదల చిత్రంగా చెప్పొచ్చు. ఇప్పటివరకూ తెలుగు..తమిళ చిత్రాలకే పరిమితమైన అమ్మడి క్రేజ్ ఈ సినిమాతో మరింత విస్తరిస్తుంది.

## సల్మాన్ టైగర్

# సీక్వెల్ టైగర్-3



బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ నటించిన ఏక్ థా టైగర్ , టైగర్ జిందా హై సినిమాలు బ్లాక్ బస్టర్ హిట్ అయిన విషయం తెలిసిందే. ఇదే ఫ్రాంఛైజీలో వస్తున్న తాజా చిత్రం టైగర్ 3. మనీశ్ దర్శకత్వం వహిస్తుండగా యాష్ రాజ్ బ్యానర్‌పై ఆదిత్య చోప్రా నిర్మిస్తున్నాడు. మొదటి రెండు చిత్రాల్లో హీరోయిన్‌గా నటించిన బాలీవుడ్ బ్యూటీ కత్రినాకైఫ్ ఈ చిత్రంలో కూడా హీరోయిన్‌గా చేస్తుంది. బాలీవుడ్ బాద్ షా షారుఖ్ ఖాన్ కామియోలో మెస్మరైజ్ చేయబోతున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన ఫస్ట్ లుక్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ క్రమంలో సినిమా నుంచి మేకర్స్ తాజాగా ఓ సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమాని దీపావళి కానుకగా హిందీ, తెలుగు తమిళ భాషల్లో విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. అయితే విడుదల తేదీని మాత్రం మేకర్స్ ప్రకటించలేదు. కాగా దేశభక్తి ప్రధాన ఇతివృత్తంతో రాబోతున్న ఈ చిత్రంకు సంబంధించి చివరి షెడ్యూల్ మినహా దాదాపు షూటింగ్ పూర్తి చేసుకుంది. వచ్చే నెల నుంచి సినిమా ప్రమోషన్స్ ప్రారంభం కానున్నాయి. ఈ చిత్రంలో ఇమ్రాన్ హాష్మీ విలన్‌గా నటిస్తుండగా.. అశుతోష్ రాణా, అనుప్రియా గోయెంకా, రిద్ధి డోగ్రా, అంగద్ బేడి కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## కలెక్షన్లలో

# ఖుషీ దూకుడు




విజయ్ దేవరకొండ సమంత జంటగా శివ నిర్వాణ దర్శకత్వంలో వచ్చిన ఖుషి సినిమా మొదటినుంచి కూడా పాజిటివ్ వైబ్రేషన్స్ క్రియేట్ చేస్తూ బాక్సాఫీస్ వద్ద అంచనాలను అయితే పెంచేసింది.

మ్యూజిక్ తో పాటు టీజర్ ట్రైలర్ అలాగే మరికొన్ని పోస్టర్లు కూడా జనాలను థియేటర్లకు వచ్చేలా చేశాయి. మొత్తానికి మొదటి రోజు అయితే చాలా ఏరియాలలో ఈ సినిమా హౌస్ ఫుల్ కలెక్షన్స్ తో దర్శనమించింది. ఇక విజయ్ దేవరకొండ మొదటి రోజు ఖుషి సినిమాతో ఏపీ తెలంగాణలో కెరీర్ బెస్ట్ కలెక్షన్స్ అందుకు న్నాడని చెప్పవచ్చు. లైగర్‌తో పోలిస్తే ఇప్పుడు ఖుషి సినిమా ఏపీ తెలంగాణలో అంతకంటే ఎక్కువ స్థాయిలో షేర్ కలక్షన్స్ అందుకుంది. మిగతా భాషల్లో ఎలా ఉన్నా తెలుగులో మాత్రం రౌడి స్టార్ ప్రతి సినిమాతో తన మార్కెట్ను పెంచుకునే విధంగా అడుగులు వేస్తూ ఉన్నాడు. ఇక ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా 52 కోట్ల రేంజ్ లో అయితే ప్రీ రిలీజ్ బిజినెస్ చేసింది. ఖుషి సినిమా బ్రేక్ ఈవెన్ టార్గెట్ 53 కోట్లు. అంటే సినిమా లేటెస్ట్ కలెక్షన్స్ బట్టి ఇంకా 38 కోట్లకు పైగానే షేర్ కలెక్షన్స్ రావాల్సి ఉంది.

## ఈ ఆస్తిత్వం..వ్యక్తిత్వం మీరే

### - తండ్రి హరికృష్ణకు ఎన్టీఆర్ నివాళి





నందమూరి తారకరామారావు నట వారసుడు హరికృష్ణ నటుడిగాను, రాజకీయ నాయకుడిగాను ఎంతో మంది మనసులు గెలుచుకున్నారు. తెలుగు చిత్రసీమలో తొలి నటవారసునిగా నిలిచిన నందమూరి హరికృష్ణ 'శ్రీకృష్ణావతారం'లో నటించి అలరించారు. నటుడిగా, నిర్మాతగా, క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా వైవిధ్యమైన పాత్రలు పోషించిన హరికృష్ణ రాజకీయాలలోను సత్తా చాటారు. నందమూరి హరికృష్ణ 67వ జయంతి. ఈ సందర్భంగా సినీ, రాజకీయ ప్రముఖులు నందమూరి అభిమానులు ఆయనని స్మరించుకుంటున్నారు. తాజాగా తన తండ్రిని స్మరించుకుంటూ జూనియర్ ఎన్టీఆర్ కూడా ఓ ఎమోషనల్ ట్వీట్ చేశారు.నాన్న మీ 67వ జయంతిన మిమ్మల్ని స్మరించుకుంటూ? ఈ అస్తిత్వం మీరు. ఈ వ్యక్తిత్వం మీరు. మొక్కవోని ధైర్యంతో కొనసాగే మా ఈ ప్రస్థానానికి నేతృత్వం మీరు. ఆజన్మాంతం తలుచుకునే అశ్రుకణం మీరే' ఇట్లు మీ నందమూరి కళ్యాణ్ రామ్, నందమూరి తారకరామరావు అని జూనియర్ ఎన్టీఆర్ ఎమోషనల్ ట్విట్ చేశారు. కాగా ప్రస్తుతం ఈ పోస్టు వైరల్ అవుతుంది.

## పవన్ కళ్యాణ్‌కు

# బర్త్‌డే గిఫ్ట్

### - ఓజి నుంచి ఫస్ట్ గ్లింప్స్ విడుదల




పవన్‌కల్యాణ్ హీరోగా నటిస్తున్న చిత్రం 'ఓజి'సుజీత్ దర్శకత్వంలో డి.వి.వి.ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై డి.వి.వి దానయ్య నిర్మిస్తున్నారు. పవన్‌కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు చెబుతూ 'హంగ్రీ చీతా' పేరుతో మేకర్స్ ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. అర్జున్ దాస్ వాయిస్‌తో మొదలైన ఈ గ్లింప్స్ పవర్‌ఫుల్‌గా ఉంది. పవన్‌కల్యాణ్ ఎలివేషన్స్ చూస్తుంటే రోమాలు నిక్కబోడిచేలా ఉన్నాయి. ఎప్పటిలాగే పవన్‌కల్యాణ్ లుక్స్, పవర్‌ఫుల్ డైలాగ్‌లు అభిమానులకు ఫుల్ ట్రీట్ ఇచ్చేలా ఉన్నాయి. ప్రియాంక ఆరుళ్ మోహన్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో ప్రకాశ్‌రాజ్, ఇమ్రన్ హాష్మీ, అర్జున్ దాస్, శ్రేయారెడ్డి, హరీశ్ ఉత్తమన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. 'వాడు నరికిన మనుషుల రక్తాన్ని మాత్రం ఇప్పటికీ ఏ తుపాను కడగలేకపోయింది..అలాంటోడు మళ్లీ తిరిగి వస్తున్నాడు అంటే.. సాలా.. షేక్.. షివర్ ఆ జాయేగా' అంటూ అర్జున్ దాస్ చెప్పిన డైలాగ్ ఆకట్టుకుంటుంది.'నెత్తురుకు మరిగిన హంగ్రీ చీత.చూపుగాని విసిరితే ఓర కంటడెత్ కోట కన్ఫమ్ అంట...ఎవరికీ అందనిది అతని రేంజ్'అంటూ బ్యాగ్రౌండ్ సాంగ్ అదిరిపోయేలా ఉంది. తమన్ అందించిన సంగీతం గూస్ బంప్స్ ఖాయం అనేలా ఉంది. ఫస్ట్ లుక్.. లాంటివి ఏమీ లేకుండా హంగ్రీ చీతా పేరుతో ప్రేక్షకులకు మాస్ ట్రీట్ ఇచ్చారు 'ఓజి' మేకర్స్

## భారీ బడ్జెట్ చిత్రంగా

# విజయ్ లియో




ఇళయదళపతి విజయ్ ప్రస్తుతం లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో లియో మూవీ చేస్తోన్న సంగతి తెలిసిందే. పాన్ ఇండియా మూవీగా తెరకెక్కిన ఈ చిత్రం అక్టోబర్ లో దసరా కానుకగా రిలీజ్ కాబోతోంది. ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. తమిళ్ లో హైయెస్ట్ బిజినెస్ చేసిన మూవీగా రికార్డు సృష్టించింది. లోకేష్ సినిమాటిక్ యూనివర్స్ నుంచి ఈ మూవీ రాబోతోంది. లియో రిలీజ్ తర్వాత విజయ్ 68 మూవీని స్టార్ట్ చేస్తాడు. ఇప్పటికే ఈ మూవీ ప్రీ ప్రొడక్షన్ వర్క్ స్టార్ట్ అయ్యింది. పాన్ ఇండియా లెవల్ లోనే భారీ బడ్జెట్ తో ఈ సినిమా వెంకట్ ప్రభు దర్శకత్వంలో తెరకెక్కనుంది. ఇదిలా ఉంటే ఈ మూవీలో విజయ్ తండ్రి కొడుకుల పాత్రలలో కనిపించనున్నాడంట. అయితే వీటిలో ఒక పాత్ర హీరోగా, మరో పాత్ర విలన్ గా ఉంటుందని టాక్ వినిపిస్తోంది. తండ్రి పాత్రని సరికొత్తగా డిజైన్ చేయబోతున్నారంట. ఈ మూవీలో విజువల్ ఎఫెక్ట్స్ పార్ట్ కూడా ఎక్కువగానే ఉంటుందని సమాచారం. వీటికోసం ప్రపంచంలో అత్యున్నత విఎస్ఎక్స్ టీమ్ లలో ఒకటైన జాఅ ఇన్స్టిట్యూట్ ఫర్ క్రియేటివ్ టెక్నాలజీస్ తో పని చేయబోతున్నారంట. అవతార్, స్పైడర్ మెన్ 2, ది ఎవెంజర్స్, జంగిల్ బుక్ లాంటి హాలీవుడ్ సినిమాలకి వీరు విఎఫ్ఎక్స్ అందించారు. ఫోటో డూప్లికెటింగ్ టెక్నాలజీలో వీరు పెర్ఫెక్ట్ గా వర్క్ చేస్తారంట. అందుకే వెంకట్ ప్రభు సైతం ఏరికోరి మరీ ఈ టీమ్ తో ఒప్పందం చేసుకున్నారు. తాజాగా దర్శకుడు జాఅ ఇన్స్టిట్యూట్ ఫర్ క్రియేటివ్ టెక్నాలజీస్ వెళ్ళి అక్కడి ఫోటోలని ట్విట్టర్ లో పంచుకున్నారు. వాటికి వెల్ కమ్ టూ ఫ్యూచర్ అనే క్యాప్షన్ ఇచ్చారు. దీనిని బట్టి ఆ సంస్థతో విజయ్ 68 కోసం ఒప్పందం చేసుకున్నట్లు క్లారిటీ వచ్చింది. ఈ సినిమాలో స్టార్ క్యాస్టింగ్ ని తీసుకునే ప్రయత్నం చేస్తున్నారంట. ఇతర భాషలకి సంబందించిన నటులు కూడా భాగమయ్యే అవకాశం ఉంది. సుమారు 300 కోట్ల బడ్జెట్ తో ఈ సినిమా చేయబోతున్నారు.

## భారీ కలెక్షన్లు రాబడుతున్న జైలర్

### - 7నుంచి ఓటిటిలో స్ట్రీమింగ్




సూపర్ స్టార్ రజనీకాంత్ ప్రధాన పాత్రలో నటించిన పాన్ ఇండియా చిత్రం జైలర్ . తమన్నా, రమ్యకృష్ణ కథానాయికలుగా నటించిన ఈ సినిమా బ్లాక్‌బస్టర్ హిట్ సాధించింది. అనిరుధ్ సంగీతం అందించిన ఈ చిత్రాన్ని కళానిధి మారన్ నిర్మించాడు. ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా రూ.600 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లు రాబట్టింది ఈ చిత్రం. ఇక తమిళంలో ఈ మార్క్ అందుకున్న రెండో సినిమాగా జైలర్ నిలిచింది. తొలిస్థానంలో రోబో 2.నీ ఉంది. రోబో సీక్వెల్ ఈ రికార్డును పది రోజుల్లో అందుకోగా.. జైలర్ 18రోజుల్లో సాధించింది. అయితే ఆగష్టు 10న విడుదలైన ఈ చిత్రం నెల తిరగకుండానే ఓటీటీ లాక్ చేసుకుంది.ప్రముఖ ఓటీటీ ఎ÷–లాట్‌ఫామ్ 'అమెజాన్ ప్రైమ్ వీడియో' లో సెప్టెంబర్ 7 నుంచి ఈ చిత్రం తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో స్ట్రీమింగ్ కానుంది.

# ఈటెల రాజేందర్ కనుసైగల్లో బిజెపి పార్టీ

**- బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యేలకు బిజెపి పార్టీలో టికెట్ల**

**- సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడితే బిజెపి పార్టీ ఎమ్మెల్యేలు బిఆర్ఎస్ కి మద్దతు తెలిపేందుకేనా.?**

**- ఈటెల రాజేందర్ ను సీఎం అభ్యర్థిగా బిజెపి అధిష్టానం ప్రకటిస్తుందా.?**

**- బిజెపి పార్టీలో చేరిన కొత్తవారికి ఎమ్మెల్యే టికెట్లు ఎలా ఇస్తారని సీనియర్ల అలక**



**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్)** ఈటెల రాజేందర్ ఆధ్వర్యంలో చేరిన వారికి బిజెపి పార్టీలో టికెట్ల.? పార్టీని నమ్ముకుని ఇన్ని సంవత్సరాలు పార్టీకి సేవ చేసిన వారికి మొండి చెయ్యినా.? బిజెపిలో కూడా పారాషూట్ లో వచ్చిన వారికి టికెట్లు ఇస్తే పార్టీ యొక్క విధి విధానాలు ఏమి కావాలని బిజెపి నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఈటెల బిజెపి పార్టీలో విభజించి పాలించడానికే బిజెపి పార్టీలో చేరారా.? మాజీలు తప్ప ఈటెల కు ఎవరు కనిపిస్తే లేరా.? వివిధ పార్టీలో పని చేసిన మాజీ ఎమ్మెల్యేలు తో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందా.? వేరే పార్టీలో అవసరం లేదని టికెట్ ఇవ్వని నాయకులకు బిజెపి పార్టీ టికెట్ ఎందుకు ఇస్తుంది బిజెపిలో ఎమ్మెల్యేగా పోటీ చేసే నాయకులే లేరా.? ఇతర పార్టీల నుంచే వచ్చే నాయకులే బిజెపి పార్టీకి బలమా.? సొంతంగా పార్టీలో బలమైన నాయకుడు లేరా.? బిజెపి పార్టీ ఎన్నికల కమిటీ ప్రచార చైర్మన్ గా పార్టీలో నుంచి పొమ్మనలేక ఈ పదవి అప్పగించారా.? ఏ రాష్ట్రంలో లేని పదవి ఈటెల కు కట్ట పెట్టడానికి మతలబు ఏమిటి.? బిజెపి పార్టీ లో అసెంబ్లీ ఎన్నికల సీట్లు ఇచ్చేది ఈటెల రాజేందర్ ఏనా అని బిజెపి నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఈటెల రాజేందర్ ఒంటెద్దు పోకడ తో పార్టీకి నష్టం వాటిల్లకప్పదని ఈటెల ఆధ్వర్యంలో చేరే బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యేలు బిజెపి సిద్ధాంతాలతో కార్యకర్తలతో పార్టీని బలోపేతం చేయగలరా.? రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ సీఎం అభ్యర్థి గా ఈటెల రాజేందర్ ను ప్రకటించనున్నారని ప్రచారం జరుగుతోంది మరి బిజెపి పార్టీలో ఉన్న సీనియర్ నాయకులు పార్టీ బలోపేతానికి చేసిన కార్యక్రమాలు మరి వారి పరిస్థితి ఏమి కావాలి పార్టీని నమ్ముకొని పార్టీకి సేవ చేస్తున్న ఎంతో మంది సీనియర్లను కాదని ఈటెల ను తెలంగాణ రాష్ట్ర బిజెపి ముఖ్యమంత్రి అభ్యర్థిగా అధిష్టానం ప్రకటిస్తే బిజెపి సీనియర్ నాయకులు ఈటెల రాజేందర్ కు సహకరిస్తారా.? అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఈటెల రాజేందర్ బిజెపి పార్టీని తన చేతుల్లో తీసుకొని తెలంగాణ రాష్ట్రంలో ఏక చక్రాధిపత్యంగా బిజెపి పార్టీని తన కనుసైగల్లో ఉంచుకోవాలన్న ధీమాతో బిఆర్ఎస్ పార్టీలో ఉన్న తన మిత్రులను, సీనియర్ నాయకులను, మాజీ మంత్రులను, మాజీ ఎమ్మెల్యేలను, బిజెపి పార్టీలోకి ఆహ్వానిస్తున్నారని బిజెపి పార్టీలో ఉన్న సీనియర్ నాయకుల పరిస్థితి ఏమిటని పార్టీని నమ్ముకుని పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశామని ఇప్పుడు కొత్తగా వచ్చిన నాయకులకు బిజెపి పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థులుగా ప్రకటిస్తే మా పరిస్థితి ఏమిటని బిజెపి సీనియర్ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఢిల్లీ స్థాయి నేతలు కూడా ఈటెల రాజేందర్ కు వత్తాసు పలకడం అంటే బిజెపి బిఆర్ఎస్ పార్టీలు ఒకటేనా అని అర్థమవుతుందని కావాలనే ఈటెల రాజేందర్ ని బిజెపిలో కేసీఆర్ పంపించాడా అన్నట్టుగా అర్థమవుతుందంటున్నారు. ఇప్పటికైన బిజెపి అధిష్టానం అభ్యర్థుల విషయంలో ఒక నిర్ణయం తీసుకోవాలని లేకపోతే పార్టీకి నష్టం వాటిల్లక తప్పదని బిజెపి సీనియర్ నాయకులు హెచ్చరిస్తున్నారు. మాజీ మంత్రి కృష్ణ యాదవ్ ను బిజెపి పార్టీలో తీసుకునేందుకు ఈటెల రాజేందర్ తో కృష్ణ యాదవ్ చర్చలు జరిపారని ఈటెల రాజేందర్ టైం ఇచ్చాకే కృష్ణ యాదవ్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశాడని మరి బిజెపి పార్టీలో కృష్ణ యాదవ్ ను అడ్డుకున్నది ఎవరని రాష్ట్రంలో యాదవ సామాజిక వర్గానికి చెందిన బలమైన నాయకుడిగా కృష్ణ యాదవ్ కు బీసీ సంఘాలతో వివిధ వర్గాలతో కృష్ణ యాదవ్ కు మంచి పట్టున్న నాయకుడిగా జంట నగరాల్లో మాస్ లీడర్ గా పేరున్న నాయకుని బిజెపి పార్టీలో చేరకుండా ఎవరు కుట్ర చేశారని ఇది పార్టీకి నష్టం కాదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈటెల రాజేందర్ ఒంటెద్దు పోకడతో బిజెపి పార్టీకి నష్టం వాటిల్లుతుందని బిఆర్ఎస్ పార్టీ తో ఈటలకు స్నేహపూర్వకమైన ఒప్పందం ఏమైనా ఉన్నదా.? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పార్టీ బలోపేతానికి చేయవలసిన కార్యక్రమాలు ఏమీ చేయకుండా ఈటెల రాజేందర్ మౌనంగా ఉండడానికి గల కారణం ఏమిటని బిజెపి పార్టీలో చేరికలు కూడా లేకపోవడంతో పార్టీలో ఉన్న నాయకులు కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారని ఈటెల రాజేందర్ ని నమ్మి బీజేపీ అగ్ర నాయకులు ఈ ఆలోచనతో ఈటెల రాజేందర్ ని ముందుకు నడుపుతున్నారో అర్థం కావడం లేదని బిజెపి సీనియర్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. దానితో బిజెపి పార్టీలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి.

## ముందు ముందు బీజేపీలోకి పెద్ద ఎత్తున చేరికలు: కిషన్ రెడ్డి




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** ముందు ముందు బీజేపీలో పెద్ద ఎత్తున చేరికలు ఉంటాయని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. కుల సంఘాల పెద్దలు, వెనుకబడిన తరగతుల వారు తమ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. సంగారెడ్డి జిల్లాకు చెందిన పలువురు కాంగ్రెస్ నేతలు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గజ్వేల్ నియోజకవర్గం కేసీఆర్ ప్రయివేటు ఆస్తి కాదన్నారు. శుక్రవారం కామారెడ్డి నుండి గజ్వేల్ వెళ్తోన్న బీజేపీ నేత రమణారెడ్డి, కార్యకర్తలను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమన్నారు. గతంలో బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరగలేదని, ఆ బాధ్యత బీజేపీ తీసుకుంటుందన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే బీఆర్ఎస్ ప్రభుత్వం బీజేపీ నేతలను ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. కామారెడ్డి నేతలు గజ్వేల్‌కు వెళ్తామంటే కేసీఆర్ ఎందుకు ఆందోళన చెందుతున్నారని ప్రశ్నించారు. గజ్వేల్ నియోజకవర్గంలో ఇచ్చిన హామీలు అన్నీ అమలు చేస్తే భయమెందుకన్నారు. గజ్వేల్‌ను కేసీఆర్‌కు నిజాం రాసిచ్చాడా? లేక ఓవైసీ రాసిచ్చాడా? అని ఎద్దేవా చేశారు. అడ్డుకునే ప్రయత్నాలు చేస్తే బీజేపీ ఊరుకోదన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు రైతులు తమ బలం చూపిస్తారన్నారు. ఈ ప్రభుత్వంలో అన్నింటా కమీషన్‌లు, వాటాలు తీసుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ కమీషన్ ప్రభుత్వం అయితే, బీఆర్ఎస్ వాటాల ప్రభుత్వమన్నారు.

## తెలంగాణకు వర్షసూచన

**- పలు జిల్లాల్లో భారీ వర్షాలకు అవకాశం**

**- ఎల్లో అలర్ట్ జారీచేసి వాతావరణశాఖ**




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** ఎండలు, వేడితో అల్లాడుతున్న ప్రజలకు వాతావరణ శాఖ చల్లని కబురు అందించింది. రాగల మూడు రోజుల్లో తెలంగాణవ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ చేసింది. పలుజిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం కురిసే అవకాశం ఉందని పేర్కొంది. శనివారం నుంచి ఆదివారం ఉదయం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, కామారెడ్డి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదివారం నుంచి సోమవారం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని అంచనా వేసింది.

# కాంగ్రెస్ వైపు బేతి సుభాష్ రెడ్డి చూపు.?

**- పిసిసి అధ్యక్షుడితో చర్చలు జరిపారని గుసగుసలు - పార్టీ మార్పు పై క్లారిటీ ఇవ్వని భేతి**

**- పార్టీ మారాలన్న ఆలోచనతోనే కెసిఆర్ ను ప్రశ్నించాడా.? - అందుకే వారం రోజుల డెడ్ లైన్ పెట్టాడా**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఉప్పల్ నియోజకవర్గంలో రాజకీయం రోజు రోజుకు రసవత్తరంగా మారిందని కెసిఆర్ అభ్యర్థులను ప్రకటించాక ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి కి అవకాశం రాకపోవడంతో బిఆర్ఎస్ పార్టీ నుంచి పోటీకి బండారి లక్ష్మారెడ్డి ఆ పేరును అధిష్టానం ప్రకటించడం తెలిసిన విషయమే. బేతి సుభాష్ రెడ్డి వర్గం ఏం చేయాలో తోచక వారం రోజుల తర్వాత ప్రెస్ మీట్ పెట్టి ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రశ్నల వర్షం కురిపించారు. బేతి సుభాష్ రెడ్డి పార్టీ మారాలన్న ఆలోచనతోనే ప్రెస్ మీట్ పెట్టి కెసిఆర్ కు ప్రశ్నల వర్షం కురిపించాడా.? అని నియోజకవర్గ ప్రజలు నాయకులు గుసగుసలు పెడుతున్నారు. భేతి సుభాష్ రెడ్డి పార్టీ మారేందుకు మాజీ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ ప్రోద్బలంతో పార్టీ మారేందుకు ఒత్తిడి తెస్తున్నట్టు పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తో కూడా చర్చలు జరిపినట్టు సమాచారం. ఉప్పల్ కాంగ్రెస్ పార్టీలో రాగిడి లక్ష్మారెడ్డి కొంతకాలంగా ప్రజలకు దగ్గరవుతూ మధుర చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహించుకుంటూ అన్ని వర్గాల ప్రజలతో మమేకమై తనకు తోచిన సహాయాన్ని చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గట్టిగా కృషి చేస్తూ ముందుకు వెళుతున్న సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరు ఉండడంతో ఇక్కడి నుంచి బేతి సుభాష్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం టికెట్ ఖరారు చేయకపోవడంతో సుభాష్ రెడ్డికి మాజీ కార్పొరేటర్ కి ఉన్న సత్సంబంధాలతో మాజీ కార్పొరేటర్ సుభాష్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్టు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. ఇంతకాలంగా కాంగ్రెస్ పార్టీని కాపాడుకుంటూ తాను చేసిన సేవలకు అధిష్టానం రాగిడి లక్ష్మారెడ్డికి టిక్కెట్టు వస్తుందన్న కుళ్ళు కుతంత్రాలతో మాజీ కార్పొరేటర్ ప్రస్తుత ఉప్పల్ ఎమ్మెల్యే బెతి సుభాష్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలోకి తీసుకురావాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్టు సమాచారం. బేతి సుభాష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరితే ఉప్పల్ నియోజకవర్గ టికెట్ కన్ఫామ్ చేస్తామని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నుంచి సమాచారం ఉందంటూ నియోజకవర్గంలో భేతి సుభాష్ రెడ్డి అనుచరుల ప్రచారం చేసుకుంటున్నారని మరి ఇన్ని సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీలో సేవ చేసిన రాగిడి లక్ష్మారెడ్డి పరిస్థితి ఏమిటని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరపున ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యలను తీర్చడంతోపాటు ప్రతిపక్ష నాయకుడిగా మంచి ప్రేయర్ తెచ్చుకున్న ఆర్ ఎల్ ఆర్ కు అధిష్టానం అన్యాయం చేస్తుందా.? బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి తో ఇప్పటికే ఉప్పల్ నియోజకవర్గం నుంచి రాజకీయ పార్టీల నాయకులు అతనితో ఉన్న సత్సంబంధాలతో బండారి లక్ష్మారెడ్డికి మద్దతు పలుకుతామని వివిధ కాలనీ నుంచి అధ్యక్షులు యువజన సంఘాలు, మహిళా సంఘాలు ఇప్పటికే ప్రతి ఒక్కరు మద్దతుగా నిలిచారని ఇప్పుడు బండారి లక్ష్మారెడ్డికి బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం టికెట్ కన్ఫామ్ చేయడంతో భేతి సుభాష్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి జెండా మోయని నాయకుడికి పార్టీ టికెట్ ఎలా ఇచ్చిందని రౌడీలకు కబ్జాకోర్లకే బిఆర్ఎస్ పార్టీలో టికెట్ ఇస్తారని అనడంతో రాజకీయ విశ్లేషకులు నాయకులు ఆలోచనలు పడ్డారు. ఉద్యమ నాయకుడిగా సుభాష్ రెడ్డికి ముఖ్యమంత్రి కెసిఆర్ తో ఉన్న సత్సంబంధాలతో ఉప్పల్ నియోజకవర్గంలో తనకంటూ ఒక బలాన్ని ఒక వర్గాన్ని సంపాదించుకొని పార్టీలో ఏకచక్రాధిపత్యాన్ని ఏలినటువంటి సుభాష్ రెడ్డికి బండారి లక్ష్మారెడ్డి తో చెక్ పెట్టాలని అధిష్టానం ఆలోచనతో బండారి లక్ష్మారెడ్డికి టికెట్ కన్ఫర్మ్ చేసిందా.? అని నాయకులు మాట్లాడుకుంటున్నారు. అందుకే ప్రెస్ మీట్ పెట్టి కెసిఆర్ కు ఎదురు ప్రశ్నించిన సుభాష్ రెడ్డి పార్టీ మారే ఆలోచనతోనే కెసిఆర్ ను ప్రశ్నించాడా.? అని నియోజవర్గ ప్రజలు అనుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీలో బేతి సుభాష్ రెడ్డికి టికెట్ కన్ఫామ్ చేస్తే పార్టీని నమ్ముకొని ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆర్ ఎల్ ఆర్ పరిస్థితి ఏమిటని నియోజకవర్గ కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా రానున్న రోజుల్లో ఉప్పల్ నియోజకవర్గంలో రాజకీయం రసవత్తరంగా మారడానికి ఆస్కారం ఉందని విశ్లేషకులు అంటున్నారు. భేతి చూపు కాంగ్రెస్ వైపా.? లేక బిఆర్ఎస్ వైపేనా వేచి చూడాలి.



# ఆధాయం భారీగా ఉన్న అభివృద్ధి సూన్యం

**- డబ్బలిచ్చే వారికి గర్భగుడి ప్రవేశం ప్రత్యేక పూజలు**

ఉర్కోండ (ప్రశ్న న్యూస్) అత్యంత మహిమాన్వితమైన, గొప్ప చరిత్ర కలిగిన శ్రీ పబ్బతి అంజనేయస్వామి ఆలయంలో ఆదికారుల నిర్లక్ష్యం వల్ల భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా ఉర్కోండ మండల పరిధిలోని ఉర్కోండపేట గ్రామంలోని శ్రీ పబ్బతి అంజనేయస్వామి దేవస్థానంలో మూడవ శ్రావణ శనివారాన్ని పురస్కరించుకొని స్వామి వారికి విశేష సేవలు, భారీగా సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణ మంతా కిటకిట లాడింది. ఈ నేపద్యంలో స్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తులు భారులు తీరి వేచి ఉండే పరిస్థితులు నెలకొన్నాయి. శ్రావణ శనివారాలలో భక్తులు అత్యధికంగా రావడమే కాక 100 -150 వరకు సత్యనారాయణ వ్రతాలను ఆచరిస్తారని తెలిసినను ఇందు కనుగుణంగా ఏర్పాట్లను చేయడంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారులు, కమిటీ సభ్యులు పూర్తిగా విఫలమైన్నారని భక్తులు తెలిపారు. ఆలయంలో కనీస వసతులు, మంచినీటి సౌకర్యంగాని అలాగే మరుగుదొడ్లు, స్నానాలకు సరైన సౌకర్యాలు లేక ముఖ్యంగా మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురవు చున్నను పట్టింపు లేదు. ఇక ప్రతి శనివారం రాత్రి అంతా భజనలతో జాగారం చేస్తారని, అలాగే ఆలయ పరిసర ప్రాంతంతో నిద్ర చేసేందు అధిక సంఖ్యలో వచ్చే భక్తులకు ఇక్కడ అధికారుల నిర్లక్ష్యం తీవ్ర విఘాతంగా మారిందని భక్తులు వాపోయారు. అలాగే ఈ దేవస్థానానికి భక్తుల రాక భారీగా ఉండడంతో ఆలయానికి ఆధాయం కూడా భారీగానే ఉంటుందని, ఆలయ పూజారులు సైతం భక్తుల మనోభావాలను దెబ్బతీసే విదంగా ప్రవర్థిస్తు పెద్ద మొత్తంలో డబ్బులు సమర్పించుకునే వారికే ప్రాధాణ్యతనిస్తు గర్భగుడిలోకి పంపి ప్రత్యేక పూజలు నిర్వహిస్తు సాధారణ భక్తులను విస్మరిస్తు పూజాధీకాలను సైతం తూతూ మంత్రంగా చేయడం వీరికి పరిపాటిగా మారిందని, వీరి ప్రవర్థన ఆయిన వారికి ఆకుల్లో కాని వారికి కంచాల్లో అనే సామెతకు సరిపోయేలా మారింది. ఇంత గొప్ప చరిత్ర ఉన్న ఆలయంలో భక్తులను నిలువు దోపిడి చేస్తున్న అధికారులు,పూజారుల ధన ధాహనికి అడ్డుకట్ట వేసి దేవాలయంలో కనీస వసతులను ఏర్పాటు చేసి భక్తులకు భగవంతునిపై ఉన్న నమ్మకాన్ని సడలకుండా తగు చర్యలు తీసుకోవాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.



Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588